ఇష్టారాజ్యంగా ఇసుక తరలింపు - పట్టించుకునే వారెవరు

నవతెలంగాణ-ఆత్మకూర్



ప్రభుత్వ నిబంధన ప్రకారం అనుమతులు లేకుండా వాగుల్లోని ఇసుకను తరలిస్తున్న కూడా తప్పించుకునే నాథుడే కరువయ్యారు. గురువారం మండలం జాతీయ రహదారి నీరుకుళ్ల క్రాస్‌రోడ్డు సమీపంలో చలివా గులోని ఇసుకను ట్రాక్టర్ల ద్వారా కొందరు తరలిస్తు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. చలివాగు చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ అనుమతితో, అలాగే అధికార పార్టీ నాయకుడు ఏలాంటి అనుమతులు లేకుండా వాగులోని ఇసుకను తరలిస్తున్న కూడా ఎవరు పట్టించుకోకపోవడంపై మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ చూపి ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన దసరా ఉత్సవ కమిటీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ప్రావీణ్యను కలిశారు. ఈసందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద జరగనున్న బతుకమ్మ, దసరా ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లు చేయాలని వినతిపత్రం సమర్పించారు. వీరి వినతిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలతభాస్కర్, దసరా ఉత్సవ సమితి కన్వీనర్ భయ్య స్వామి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, బాంబుల కుమార్, గోరంటాల మనోహర్, ప్రతినిధులు గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారియా, దుబ్బ శ్రీనివాస్, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, సిద్ధోజు శ్రీనివాస్, రాచర్ల శ్రీనివాస్, యాదగిరి, సురేష్, సతీష్, గోపి పాల్గొన్నారు.

ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో 25 ఏళ్లుగా ప్రైవేట్ కాలేజ్‌లలో పని చేస్తున్న లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ (కాకతీయ) ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. భీమారం మాతశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి వి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేటు కళాశాలలో పనిచేసే లెక్చరర్స్ ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ అదేవిధముగా ఐఐటి, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చి తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించ డంలో విజేతలై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమునకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెడుతున్నారన్నారు. అలాంటి ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ కుటుంబాలను పోషించుకోలేక తీవ్రమయిన దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వారికి రాజ్యాంగబద్ధముగా సంక్రమించే కనీస వేతనం,హెల్త్ కార్డులు, జీవిత భీమా,ఉద్యోగ భద్రత కలిపించాలి అని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రైవేటు కాలేజ్ లెక్చరర్స్ సంక్షేమానికి ప్రాధాన్యత ప్రకటించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకే మద్దతు ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మగాని ప్రమోద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినవంక రాజు, వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు అనిల్ రెడ్డి, హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్‌రావు, మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు నీలం వెంకటేశ్వర్లు, ఈసీ మెంబర్లు ముఖేష్, రాజీరెడ్డి, మమత, కవిత, హిమబిందు, రాధిక, రజిత,శ్రీధర్, స్వామి, ప్రసాద్, శివకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కెనాల్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం

నవతెలంగాణ-మట్టెవాడ



కాకతీయ కెనాల్‌లో గుర్తు తెలియని మహిళ మతదేహం కలకలం సృష్టించింది. వరంగల్ డాక్టర్స్ కాలనీ బ్రిడ్జివద్ద గల ఎస్సారెస్పీ కెనాల్‌లో వివాహిత మహిళా (26) గురువారం చనిపోయి కాలువలో నీటిపై తేలుతూ కనిపించడంతో స్థానికులు మట్టెవాడ పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి శవపంచనామచేసి పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. మహిళా వద్ద ఎటువంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో గుర్తుతెలియని శవంగా కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎవరైనా చంపి కెనాల్‌లో పడేవేశారా ? ఆత్మహత్య చేసుకుందా, కాలుజారి పడిపోయిందా ? అనేకోణంలో పోలీసులు విచారణను కొనసాగిస్తున్నారు. చనిపోయిన మహిళ మొహం ఛామన ఛాయరంగు ఉండి పంజాబీ డ్రెస్, బ్లాక్ కలర్‌టాప్, ఎర్రని పాంట్, ధరించి మెడలో మంగళ సూత్రాలు ఉన్నాయని ఎవరైనా మతదేహాన్ని గుర్తుంచినట్లయితే మట్టెవాడ ఎస్ఐ 8712685090, పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712685005లకు సమాచారం అందించాలని పోలీసులు తెలియజేశారు.

రెండవ రోజు విశ్వరూప మహా పాదయాత్ర

నవతెలంగాణ-కాశిబుగ్గ

వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మాదిగలు చేపట్టిన విశ్వరూప మహాపాదయాత్ర గురువారం రెండవ రోజుకు చేరుకుంది. మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం కాశిబుగ్గలోని అంబేద్కర్ జంక్షన్ లో ప్రారంభమైన పాదయాత్ర పోచమ్మ మైదాన్ ఎంజీఎం మీదగా శాక రాశికుంట వరకు కొనసాగుగా గురువారం సాకరాశికుంట నుండి కాశికుంట, ఉర్సు, రంగశయిపేట, దూపకుంట మీదుగా గాడేపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, ఎంఈఎఫ్ జిల్లా ఇన్చార్జ్ పల్లె ఉదయ్ మాట్లాడుతూ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు విశ్వరూప మహాపాదయాత్ర ద్వారా ప్రతి మాదిగ బిడ్డను చైతన్యం చేసి ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సంక్షేమ రంగాలలో సమానవాట దక్కేందుకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇసంపల్లి రాజు ప్రతినిధులు కోట రాజు, చాతల్ల రమేష్, తాళ్ల రమేష్, ఇనుముల పూర్ణయ్య, నామిండ్ల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ వనిత అచ్యుత పాయ్ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం గురువారం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆడేపు జనార్ధన్ మాట్లాడుతూ ఆశయంతో కృషి చేసి ఉద్యోగాలు సాధించిన వీరిని చూసి మిగతావారు స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమం లో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన సదస్సు

నవతెలంగాణ-నెక్కొండ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిఇఎ ఫండ్ స్కీమ్తో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. నెక్కొండలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కళ్లేపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఇఎ ఫండ్ స్కీమ్ ద్వారా స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, యువకులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సి యూనియన్ బ్యాంక్ కౌన్సిలర్ భాస్కర చారి, ఏపిజివి బ్యాంక్ అర్ఓ ఎఫ్ఎల్సి కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొవాలన్నారు. ఎస్బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రఘు నందన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, స్వయం సహాయక సంఘాల మహిళల ప్రతినిధులు నాగజ్యోతి, సరోజన, సాకమ్మ జ్యోతి, సునీత, రాజేశ్వరి, రైతులు, యాకూబ్, వెంకన్న, సంజీవ, సుధాకర్, సురేష్, సిబ్బంది స్వప్న, గణేష్, ప్రణీత్, యాకయ్య, జనార్దన్, రాజమణి, కవిత ప్రముఖ కళాకారులు శ్రీశైలం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత సాధికారతకు ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీఇవ్వాలి

- **దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**



నవతెలంగాణ-హన్మకొండ

తరతరాలుగా అంటరానితనం, కుల వివక్షకు గురవుతున్న దళితులకు సంక్షేమం, అభివృద్ధి, రక్షణలతోపాటు దళితుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వుంటూ దళిత సాధికారతకు సాధించేందుకు నాణ్యమైన విద్యావైద్యాన్ని అందించేవిధంగా రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిపెస్టో లలో హామీలు ఇవ్వాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత నాణ్యమైన విద్యనందించాలన్నారు.దళిత మ్యానిఫెస్టోపై హనుమ కొండలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపెతం చేయాలని,విశ్వవిద్యాలయాల పట్ల వివక్షను విడనాడలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్‌లు, గురుకులాలలో కనీస సదుపాయలు పెంపొందించాలన్నారు. ఉపాధ్యాయ, లెక్చరర్, ప్రొఫెసర్ల ఖాళీలను భర్తి చేయాలన్నారు. ఎన్నికల హామీలకు చట్టబద్దత కల్పించాలని, హామీలు అమలుచేయని పార్టీల గుర్తింపు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు పథకానికి రూ.10 లక్షల నుండి రూ.25లక్షలకు పెంచాలని,దళిత బంధు పథకం లబ్దిదారుల ఎంపిక బాధ్యతను ఎమ్మెల్యే ల నుండి తీసివేసి అన్ని పథకాల్లాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు విధానాన్ని అమలు చేసి లబ్దిదారులను ఎంపిక చేయాలని కొరారు. దళిత చిరువ్యాపారులు ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగొలు చేయాలని,చిరు వ్యాపారులకు వివిధరంగాలపై శిక్షణ ఇవ్వాలన్నారు.

దళితబంధుతోపాటు ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకు లింకేజిని తొలగించి పతకాలను మంజూరు చేయాలన్నారు.దళిత వాడలను ప్రత్యేక పంచాయతీ లుగా మర్చాలన్నారు. భూ సంస్కరణ అమలు చేయాలని, భూమిలేని దళిత కుటుంబానికి భూ పంపిణీని చట్టబద్ధంగా పంపిణీ చేయాలన్నారు. పేదలకు పంపిణీ చేసిన భూములను ప్రజా ప్రయోజల పేరుతో స్వాధీనం చేసుకొవద్దన్నారు. నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందుబాటులోకి తీసుకరావాలన్నారు. విదేశాలలో ఉన్నతవిద్యను అభ్యసించేందుకు వున్న అంబేద్కర్ విద్యానిధి పథకానికి రూ.20లక్షల నుండి వాస్తవ ఖర్చుల ఆధారంగా రూ.50లక్షలకు పెంచాలని కోరారు. గృహాలకు ఉచిత విద్యుత్‌ను 200యూనిట్లకు పెంచాలన్నారు. దళితవాడలలో,మండల,జిల్లా కేంద్రాలలో అంబేద్కర్ భవనాలను నిర్మించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ ఎస్‌డిఎఫ్ బడ్జెట్‌ను దారి మళ్లించకుండా దళితుల అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు.రాజ్యాంగ పీఠికను ప్రతి విద్యాలయాల్లో ప్రతి రోజు ప్రమాణం చేయించాలన్నారు. మహనీయులైన పూలే, అంబేద్కర్ల సమానత్వ సిద్దాంతాన్ని ప్రచారం చేయాలన్నారు. జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లను పెంచాలని,ప్రవెట్ రంగంలో రిజర్వేషన్‌లను అమలు చేయాలన్నారు. వ్యవసాయ, గృహ తదితర అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, ప్రమాద, ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలన్నారు. నిరుద్యోగ యువతకు,ఉపాధి,ఉద్యోగాలు కల్పించాలన్నారు. దళితులపై దాడుల నివారణకు ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

అంటరానితనం నిర్మూలనకు చర్యలు

తీసుకొవాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని,పనిదినాలను వంద నుండి 200 రోజులకు,కనీస వేతనాన్ని 800 లకు పెంచాలని,కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీం కొర్టు తీర్పు ప్రకారం నెలకు 20 వేల జీతాన్ని చెల్లించాలన్నారు.మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని చేయాలన్నారు. గృహలక్ష్మీ పథకానికి 3 లక్షల నుండి 7 లక్షలకు పెంచాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని కొనసాగించాలని, ఇప్పటికే నిర్మించిన ఇళ్ళను పేదలకు ఇవ్వాలని, మధ్యలో అగిపొయిన ఇళ్ళను పూర్తిచేసి రొడ్డు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోని హోమ్‌లెస్ ప్రజలకు,కార్మికులకు పక్కా షెల్టర్లను నిర్మించాలన్నారు.

మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని,తెలంగాణ వైతాళికులు భాగ్యరెడ్డి వర్మ, గద్దర్ తదితరుల విగ్రహలను ట్యాంకు బండ్‌పై ఏర్పాటు చేయాలన్నారు. పల్లె,బస్తి దవఖానాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపెతం చేసి నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్నారు. కౌలు రైతులకు వ్యవసాయ పథకాలైన రైతు బంధు,రైతు భీమా తదితర పథకాలను అమలు చేయాలన్నారు. రైతుబంధు మాదిరిగా రోజువారి వ్యవ సాయ కూలీలకు కూలీబీమా ప్రవేశపెట్టాలన్నారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర, గ్యారంటీ చట్టాన్ని అమలు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు బిక్షపతి, రాష్ట్ర మహిళ కార్యదర్శి బొర్ర సంపూర్ణ, రాష్ట్ర నాయకులు కొమ్ముల కరుణాకర్, కులవివక్ష పోరాట సమితీ జిల్లా కార్యదర్శి మంద సంపత్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందిప్,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు తూముల సదానందం, నాయకులు మేకల అనిత,సుధాకర్, రాజేంద్రప్రసాద్, బొతు రాధ, సరోజన, వసంత, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మమైదాన్‌లో సైకో హంగామ - ఇద్దరు వ్యక్తులపై దాడి







నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరం పోచమ్మమైదాన్‌లో సైకో గురువారం వీరంగం సష్టించాడు. ఒళ్లంతా కాలిన గాయాలతో ఒంటిపైన బట్టలులేకుండా పిచ్చిపట్టిన వాడిలా ప్రవర్తిస్తూ అడ్డొచ్చిన వారిపై దాడికిదిగాడు. రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాలలు వేసే ఐరన్ స్టాండ్‌పై నిలబడి వచ్చి పోయేవాళ్లపై రాళ్లు రువ్వుతు నానాహైరానా చేశాడు. విసిగి వేసారి పోయిన బాటసారులు 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకొని సైకోని ఆపే ప్రయత్నం చేసినప్పటికీ వారిపై తిరిగబడి కాలుతో తన్నుతు చేతులతో కొట్టడు. కాలిన గాయాలతో ఇబ్బందిపడుతున్నా సైకొని కిందికి దించే ప్రయత్నంలో సాయం చేద్దామని వెళ్లిన పేయింటింగ్ కార్మికులు సాబీర్, ఖలీల్‌ను సైకో తోసివేయడంతో కిందపడ్డ వారికి తలలకుదెబ్బలు తగిలి గాయాలు కాగా కూలీలను చికిత్సకోసం ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఐరన్‌స్టాండ్ నుండి కింద దూకి పారిపోయే ప్రయత్నం చేసిన సైకొని గుమిగూడిన ప్రజలు, పోలీసుల సాయంతో బంధించి ఒళ్లంతా కాలిన గాయాలు ఉండడంతో వరంగల్ ఎంజీఎంఆసుపత్రికి తరలించారు. కాగా సైకోను ఎందుకు ఇలా చేశావని మందలించగా పిచ్చిపిచ్చి సైగలు చేస్తూ ఏం మాట్లాడకుండా తాను మధ్యప్రదేశ్ రాష్ట్రం బాలఘట్ జిల్లా మండ్లకి చెందిన సరువన్‌గా చెప్పుకుంటూ 4 రోజుల క్రితం ఇక్కడికి వచ్చానని తన ఒళ్ళు ఎలా కలిందో తనకు తెలియదని చెప్పడం విశేషం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

భారత్ బచావో ఉద్యమం పేరిట పోరాటం చేస్తున్న గాదె ఇన్నయ్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కిడ్నాప్ చేసి ఆచూకీ చెప్పడం లేదని పూర్తి భాధ్యత ఈ ప్రభుత్వాల పైనే ఉందని ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన పాలనకు అప్రజాస్వామికమైన విధానాలకు సామాజిక ప్రజాస్వామిక వాదులపై దాడులకు వ్యతిరేకంగా దేశమంతటా అన్ని రాష్ట్రాలలో వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ క్రమంలో భారత బచావో ఉద్యమం పేరిట ఉద్యమిస్తున్నటువంటి గాదె ఇన్నయ్యను బీజేపీ ప్రభుత్వమే టిఆర్ఎస్ కలిసి కిడ్నాప్ చేసి ఆచూకీ చెప్పడం లేదన్నారు. ఇన్నయ్య విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాలని, ఆయనను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకం

నవతెలంగాణ-పర్వతగిరి

సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అని గోపనపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జంపాల లింగమూర్తి అన్నారు. మండలంలోని ఆ పాఠశాలలో గురువారం ఆయన అధ్యక్షతన ఉన్నత పాఠశాల పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు మహ్మద్ అబ్దుల్ గఫార్ పి ఆర్‌టియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు







నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తిరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పాఠశాల మైదానంలో బతుకమ్మ ఆటలు ఆడి, ఆటపాటలతో కోలాటాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ, డైరెక్టర్ మామిడి అనురాధ మాట్లాడుతూ పకతిలో లభించే పూలతో బతుకమ్మలను పేర్చి జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. విద్యార్థులు బతుకమ్మ, దసరా ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ, రాజేందర్, వెంకట్, సందీప్, స్వాతి, జయ, ప్రసోన, సంధ్య, మౌనిక, సంధ్య, ఐశ్వర్య, సుమలత, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐనవోలు : ఉడుతగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తుగా బతుకమ్మ పండుగను విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తీరొక్క పూలతో పండుగ వాతావరణంలో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చుంచుకాల లింగారావు, ప్రతికంఠం ఉమాదేవి, బరిగెల రాధిక, ఆకుల పెళ్లి రవి, ఇల్లందుల రేణుక, ఇల్లందుల జ్యోత్స్న, తాటికాయల రూతు,మిద్దెపాక యశోద, విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరుతో పాటు వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నుండి తెలంగాణ ప్రతిష్టాత్మక పండుగ బతుకమ్మ దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వం సెలవులు ప్రకటించిన నేపథ్యంలో హెచ్ఎంల ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మలను పేర్చి పాటలను పాడుతూ ఆనంద డోలికల్లో మునిగితేలారు. మండల కేంద్రం వేలేరు, ఎర్రబెల్లి,శాలపల్లి తదితర గ్రామాలలో జడ్పిహెచ్ఎస్, ఎంపీపీఎస్, ప్రధానోపాధ్యాయులు జి రాజన్న, ఎం చంద్రమౌళి, లీలాబాయి, గణపతి నాయక్, ఎర్ర తిరుపతి తదితర ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు పోతుల ఉమాదేవి, కుమారస్వామి, కోటేశ్వర్ తదితర ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు రంగుల దుస్తులు ధరించి బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తబిత, రాధిక, వసంత రాణి, లీలారాణి, సుజాత, మాధవి, విజయ, వెంకటేశ్వర్లు, రాధిక, వాణి, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

వికాస్ మాస్టర్ జిలో బతుకమ్మ సంబరాలు

హనుమకొండ చౌరస్తా : గురువారం వికాస్ మాస్టర్ జి హైస్కూల్ రెడ్డి కాలనీ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాగివాణి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని దానిని కొనసాగించే క్రమం లో విద్యార్థిని విద్యార్థులకు ఈ సంస్కృతి ని నేర్పించే క్రమం లో నే బతుకమ్మ సంబరాలను నిర్వహి స్తున్నాం అని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రకతిని ఆరాధించే పండుగ అని అందుకే పూలను పేర్చి దేవత గా పూజించడం జరుగుతోంది అని తెలిపారు. విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడి నృత్యాలతో సందడి చేశారు. టీచర్స్ చేసుకు వచ్చిన పలురకాల నైవేద్యాలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మాస్టర్‌జీ విద్యాసంస్థలు కో-ఆర్డినేటర్ విజెవికె.భరత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏవో కక్కెర్ల నాగరాజు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను శ్రీ సాయి ట్రస్ట్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల తల్లులు ప్రతి ఒక్కరు బతుకమ్మను తీసుకొచ్చి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడకల్లో పాల్గొన్న తల్లులకు శ్రీ సాయిట్రస్ట్ అధ్యక్షురాలు వేముల ప్రభావతి ప్రధమ, ద్వితీయ తతీయ బహుమతులకు శ్రీ సాయి ట్రస్టు ద్వారా పట్టు చీరలు అందజేసి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, పరశువేణి జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, తల్లులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మసాగర్ : మండలంలోని కరుణాపురం గ్రామంలో సెయింట్ ఆంథోని పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నుండి తెలంగాణ ప్రతిష్టాత్మక పండుగ బతుకమ్మ దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వం సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సంస్కృతి సాంప్రదాయాలు,ప్రతిబింబించేలా బతుకమ్మలను పేర్చి ఆట పాటలను పాడుతూ ఆనంద డోలికల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు రంగురంగులతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజారపు ప్రతాప్

పాఠశాల డైరెక్టర్ అనూష, కరస్పాండెంట్ ప్రభుదేవా, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ సుధాకర్ రెడ్డి, సజన్ కుమార్, అక్బర్, మధు ,శ్రీకాంత్ ,ప్రవీణ్ ఉపాధ్యాయులు, రాధిక, దేవిక మంగ , శ్రీలత, శ్రీమతి,సంధ్య, స్వర్ణలత, శిష్మా, సంగీత , హేమిమ , సాయిాద పర్వీన్ ,అజీర తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని గౌతమివిద్యానికేతన్, విద్యోదయ, సెయింట్ థెరిస్సా పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బాలికలు బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి సుందరంగా అలంకరించి బతుకమ్మలను పాటలతో, కోలాట ఆటలతో ఆడి పాడి పాఠశాలలో సందడి చేశారు. బతుకమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఆనంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు. విద్యోదయ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరెస్పాండంట్ చల్ల నాగార్జున రెడ్డి, డైరెక్టర్ చల్ల పారిజాతం, ప్రిన్సిపాళ్ళు షరీఫ్ ,నందు ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు. సెయింట్ థెరిస్సా హై స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ చల్లా యాకూబ్ రెడ్డి- చల్లా మమత రెడ్డి, ఉపాధ్యాయులు లావణ్య, రమ్య, అనిత, శ్రావణి ,మౌనిక, పుష్పలత, మాధవి, భవాని, రచన, స్వప్న, వరలక్ష్మి, ఎం, రమేష్ ,ఎం శ్రీనివాస్ ,ఏం, దేవేందర్ ,వి శ్రీకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : మన సంస్కృతిని, సాంప్రదాయాలను భావితరాలకు అందించడంలో భాగంగా మన పండుగలను పాఠశాల విద్యార్థులతో ఎంతో వైభవోపేతంగా నిర్వహించుకోవడం జరుగుతుందని న్యూ రామన్ హై స్కూల్ కరస్పాండెంట్ రేపల్లె అశోక్ అన్నారు. 80 ఫీట్ రోడ్డులోని న్యూ రామన్ హై స్కూల్ ఆవరణలో బతుకమ్మ దసరా వేడుకలను విద్యార్థులతో కలిసి ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మలు పేర్చి విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళ్లతో కలిసి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. అనంతరం రావణాసుర వద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పాఠ్యాంశాల బోధనతో పాటు మన పండుగలు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పించడం జరుగుతుందని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఆనందంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేష్మ కౌసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్ రైటింగ్, పోస్టర్లకు అనుమతి తీసుకోవాలి

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆమంచ కృష్ణమూర్తి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో వివిధరాజకీయ పార్టీల నాయకులు ప్రచారాల కోసం వాల్ రైటింగ్, బ్యానర్లు, పోస్టర్లు అంటించాలంటే త ప్పనిసరిగా భూపాలపల్లి జిల్లాకలెక్టర్ నుండి అనుమ తి పొందాలని ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి గురు వారం తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం 12గంటలలోపు వాల్ రైటిం గ్, పోస్టర్లు, బ్యానర్లు తొలగించినట్లు తెలిపారు. ఇకనుండి ప్రచారాలకు జిల్లా కలెక్టర్ నుండి అనుమతులు పొందాకే ప్రచారాలు చేసుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా ఎక్కడైనా గోడల మీద వ్రాసిన, బ్యానర్లు, పోస్టర్లు అతికించిన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమని బంధనలను రాజకీయపార్టీ ప్రజా ప్రతినిధులుపాటించి, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని ఎంపిడిఓ కోరారు.

యువత మత్తుకు బానిస కావొద్దు : సీఐ మల్లేష్



నవతెలంగాణ-శాయంపేట

యువత గుట్కా, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసకావద్దని పరకాల రూరల్ సీఐ మల్లేష్ అన్నారు. మండలంలోని గోవిందాపూర్‌లో బుధవారం రాత్రి పోలీస్ కళాజాగృతి ఆధ్వర్యంలో గ్రామస్తులకు, యువతకు సాంస్కృతిక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూఅత్యవసర పరిస్థితులలో డయల్ 100కు కాల్ చేసి అత్యవసర సేవలు వినియోగించుకోవాలని అన్నారు. మద్యం మత్తులోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, మద్యంసేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, సర్పంచ్ బైరి శ్రీనివాస్, జాగతి కళాబందం ఇంచార్జ్ ఏఎస్ఐ నాగమణి, కళాకారులు విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్ రాజ్, చిరంజీవిలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రచార ఆర్భాటమే : చాడా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న సంక్షేమ పథకాలు ప్రచార ఆర్భాటాలకే తప్ప అమలు నామమాత్రమే అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి గారు అన్నారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శనిగరం రాజకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నా సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గత ఎన్నికల సందర్భంగా డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టి ఇస్తామని హామీ ఇచ్చారు కానీ అమలకు నోచుకోలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, పేదలకు నివాస స్థలము అమలు చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద నిజమైన లబ్ధిదారులకు కేటాయించకుండా వారికార్యకర్తలకు మాత్రమే కేటాయిస్తున్నారన్నారు.

దళితబంధు లబ్ధిదారులను ఎంపిక చేయకుండా దళితులకు అన్యాయం చేసిందని అన్నారు. బీసీ బందుకు హడావిడిగా దరఖాస్తు చేసుకోమని చెప్పి లబ్ధిదారులకు ఇప్పటివరకు కూడా నిధులు మంజూరు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలను మభ్య పెట్టడం కొరకు సంక్షేమ పథకాల పేరుతో హడావిడి చేస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల అమలు చేస్తున్న పాలకులను ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారూపాక అనిల్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మణ్, మండలం కార్యదర్శి ఉటుకురి రాములు, నిమ్మల మనోహర్, మొండయ్య వెంకటరమణ ,మర్రి విజయ్, చిరంజీవి మల్లయ్య, అశోకరావు, రాజిరెడ్డి, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంతోనే దేశ సమగ్రాభివృద్ధి

- ఎస్సార్ విశ్వవిద్యాలయం ఛాన్స్‌లర్ వరదారెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

వ్యవసాయంతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఎస్సార్ విశ్వవిద్యాలయం చాన్స్‌లర్ ఎనగందుల వరదారెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయ డిగ్రీలోని నూతనంగా చేరిన విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సార్ యూనివర్సిటీ ఫౌండర్, చాన్స్‌లర్ ఎనగందుల వరదారెడ్డి, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి, నా పంట సీఈఓ నవీన్‌కుమార్‌లు పాల్గొనగా ఎస్సార్ విశ్వవిద్యాలయ చాన్స్‌లర్ వరదారెడ్డి జ్యోతి ప్రజ్వాళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో మనుషులకు, జంతువులకు గాలి, నీరు ఎంత ముఖ్యమైనవో వ్యవసాయం కూడా అంతేముఖ్యమన్నారు. వ్యవసాయ డిగ్రీ ప్రాక్టికల్స్ నిర్వహించడానికి అనువుగా 50ఎకరాల్లో వ్యవసాయ పంటలను కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పండిస్తున్నామని తెలిపారు. వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు ఎలా ఉపయోగపడుతుందో తెలిపారు. డ్రోన్‌లవాడకం, రోబోటిక్స్ వాడకం వల్ల వ్యవసాయ రంగం ఎంత ముందంజలో ఉందో తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల డీన్, డాక్టర్ జి. భూపాల్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో లైబ్రరీ, అధునాతనమైన లాబ్ సౌకర్యాలను వినియోగించుకొని నాణ్యమైన వ్యవసాయ విధానంపై పరిశోధనలు చేసి రైతులకు మేలైన పంటలు పండించేందుకు వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు కృషి చేయాలన్నారు. వాటితో పాటు 30స్టూడెంట్ క్లబ్స్, ఎంఎస్సీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. నాలుగో సంవత్సరంలో విద్యార్థులు ఊరిలో రైతులతో పాటు నివసిస్తూ క్షేత్ర స్థాయిలో పంట గురించిన పూర్తి సమాచారాన్ని నేర్చుకోవాలన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కి హాజరయ్యారు.

అడవి జంతువులను చంపితే క్రిమినల్ కేసులు

నవతెలంగాణ-శాయంపేట

అడవిలో సంచరించే జంతువులను చంపివేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య హెచ్చరించారు. శాయంపేటలోని ప్రభుత్వ ఉన్నతబాలికల పాఠశాల వెనుక గుట్టల సమీపంలో ఉన్న ఇండ్లలోకి ఇటీవల కొండచిలువ రావడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, పోలీసులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు వచ్చేలోగా కొండచిలువను చంపి డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తలో వేసి కాల్చివేశారు. అక్కడకు చేరుకున్న ఫారెస్ట్ అధికారులు కొండ చిలువను చంపిన రాచకొండ సదానందం పై కేసు నమోదు చేసి పరకాల సబ్‌జూనియర్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు పంపించినట్లు మైసయ్య తెలిపారు.

55వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎన్నికల్లో ప్రచారం భాగంగా గురువారం 55వ డివిజన్ పరిధిలోని కోమటిపల్లిలో ఇంటిటికి తిరుగుతూ వర్ధన్నపేట బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్, స్థానిక పార్టీ కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రవి, నాయకులు బాబురావు, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నమిండ్ల రవీందర్, జిల్లా యూత్ నాయకులు నమిండ్ల అరుణ్, అరెపల్లి రాజు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, అనిల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి



నవతెలంగాణ-శాయంపేట

రగ్బీ రాష్ట్రస్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తేవాలని హెచ్ఎం శ్రీలత విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఈనెల 4న మహబూబాద్ జిల్లా కేం ద్రంలో జరిగిన జిల్లా స్థాయి రగ్బి క్రీడలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో పదోతరగతి చదువుతున్న జంగా అర్చన, 9వ తరగతి చదువుతున్న మోరే సాయి శృతిలను ఈనెల 13 నుండి 15 వరకు తొర్రూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక య్యారు. అర్చన, సాయిశృతిలను గురువారం హెచ్ఎం శ్రీలత, పిఈ టి కరిత, సర్పంచ్ కందగట్ల రవి, ఎస్ఎంసి చైర్మన్ రవీంద్రచారి అభినందించి పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

గడప గడపకు బీజేపీ కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఊరుగొండలో గురువారం బీజేపీ గడప గడపకు కరపత్రాల పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్య క్షుడు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కాళీ ప్రసాద్ , మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయడంలేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో గంకిడి బు చ్చిరెడ్డి, గిరిధర్, ముత్యాల రాజశేఖర్, దివాకర్, గోగుల సమ్మిరెడ్డి, గం డు పరుశురాం, పోలేపాక చేరాలు, బొచ్చు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లను రిలీవ్ చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య



నవతెలంగాణ-హనుమకొండ

ఇటీవల జరిగిన బదిలీలలో బదిలీ ఉత్తర్వులు పొందిన స్కూల్ అసిస్టెంట్లను వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావా రవిలు డిమాండ్ చేశారు. గురువారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన హనుమకొండ, వరంగల్ జిల్లాల జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలు, కొందరు స్వార్థంవల్ల ఆగిపోయిన బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, బదిలీ ఉత్తర్వులు పొందిన స్కూల్ అసిస్టెంట్లను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వెంటనే రిలీవ్ చేయాలని అన్నారు. కోర్టు కేసుల్లో వెంటనే ప్రభుత్వం కౌంటర్లుదాఖలు చేసి ప్రమోషన్లు, బదిలీలకు మార్గం సుగమం చేయాలని అన్నారు. చాలా పాఠశాలలో సబ్జెక్టు టీచర్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతకుముందు టీఎస్ యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు నాగటి నారాయణ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అ ర్పించారు. ఈ సందర్భం గా రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి చావా రవి మాట్లాడుతూ నారాయణ నిరంతర పోరాటం చేస్తూ అనేక ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటంచేశారని ,అప్రెం టిసి రద్దు విషయంలో, స్పెషల్ విద్యా వాలం టీర్ల రెగ్యులరైజేషన్ కోసం, 2009లో ఉపాధ్యాయులకు పెద్దఎత్తున పదోన్నతులు రావడానికి, ఉపాధ్యాయులకు మెరుగైన స్కేల్స్ రావడానికి ఇంకా అనేక సమస్యల పరిష్కారంలో నాగటి నారాయణ కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా అన్నారు. నారాయణ మరణం విద్యారంగానికి తీరనిలోటని అన్నారు.

ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.రంజిత్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు విద్యాదేవి అన్నాదేవి, సీనియర్ నాయకులు సదానంద్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సదాశివరెడ్డి, తాటికాయల కుమార్, పెండెం రాజు మరియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్.రవీందర్ రాజు, మేకిరి దామోదర్, జిల్లా కోశాధికారులు డి కిరణ్ కుమార్, శ్రీసుజన్ ప్రసాదరావు, మహిళాఉపాధ్యక్షురాలుజ్యోతి, జిల్లా కార్యదర్శులు కుమారస్వామి, గుండు కరుణాకర్, సదానందం, సిఎస్ఆర్ మల్లిక్, మోజెస్,శశిధర్ రెడ్డి, చంద్రయ్య, ఎమ్మే రావు ఫ్, బి.వెంకటేశ్వరరావు, తిరునగరి శ్రీనివాస్, ఎండి.స్టాలిన్ బేగ్, జిల్లాకమిటీ సభ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

రుణమాఫీ, ఉచిత ఎరువులు ఏ మాయే ?



నవతెలంగాణ-ఆత్మకూర్

గత ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపిస్తే ఏకకాలంలో రుణమాఫీలతోపాటు ఉచితఎరువులు అందజేస్తామని హామీలిచ్చి రైతులను మోసంచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం పతనం తప్పదని రైతు కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు రేవూరి జైపాల్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆత్మకూరు మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ఓట్ల కోసం ఒకేసారి రైతులు తీసుకున్న పంట రుణాలు మాఫీ చేస్తాం దానితోపాటు ఉచితంగా ఎరువులు అందజేస్తామని హామీలవర్షాలు కురిపించారు. తప్ప నేటి వరకు అమలు కాలేదన్నారు. పంట రుణమాఫీ 90శాతం రైతులకు కాలేదని కేవలం 10 శాతం మంది రైతులకే అందించి మోసం చేసిన ఘనుడు కేసీఆర్. బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకు వస్తున్న టిఆర్ఎస్ నేతలను హామీలపై నిల దియ్యాలని ఆయన పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ నేతలు ఎన్ని హామీలైన ఓట్ల కోసం ఇస్తారు తప్ప అమలు చేయరన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారులకు పదవులు ఇవ్వకుండా అనిచివేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ అకాలవర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందిస్తానని చెప్పి నేటి వరకు అందించకపోవడం రైతులపై చూపిస్తున్న వివక్షే అన్నారు.పంట నష్ట పరిహారం చెక్కులు ఇంకా ఎప్పుడు అందిస్తావని ఆయన ప్రశ్నించారు. రైతులను మోసం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులే ముందుండి కూల్చివేస్తారన్నారు. రైతులు ఇప్పటికైనా గమనించి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. రైతు సంఘం నాయకులు పరికరాల వాసు, అల్వాల రవి పాల్గొన్నారు.

మంద నరేష్‌కు టికెట్ ఇస్తే అండగా ఉంటాం

నవతెలంగాణ-శాయంపేట

ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థులకు అన్యాయం జరిగిన వెంటనే ఏబీఎస్ఎఫ్ జెండా పట్టుకొని వారికీ అండగా నిలుస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మంద నరేష్ కు బీఎస్పీ టికెట్‌ను ప్రకటించాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్,పూలే, కాన్షీరాం ఆశయ సాధకుడు, తెలంగాణా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన వ్యక్తి మంద నరేష్ అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు స్పందించి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడైనా నరేష్‌కు భూపాలపల్లి, పరకాల టికెట్ ఇస్తే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఎస్పీపార్టీకి అండగా ఉండి సపోర్ట్ చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ మండల అధ్యక్షులు తూర్పటి రాజ్‌కుమార్, కార్యదర్శి నజీర్, ఉపాధ్యక్షులు అంబాల లక్ష్మణ్, అభివర్ధన్, మేకల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య




నవతెలంగాణ-దామెర

జూనియర్ అసిస్టెంట్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మండలంలోని వెంకటాపూర్‌కు చెందిన ఇజ్జగిరి సతీష్ (36) ఇటీవలనే వీఆర్ఏ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగం పొంది దామెర తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్నాడు. సతీష్ గురువారం ఉదయం తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం సాయంత్రం తన తల్లి, భార్య మధ్య ఆర్థిక సంబంధమైన విషయంలో గొడవ పడగా తన కూతురితో గదిలో నిద్రించి గదిలోని ఫ్యాన్‌కి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సతీష్ తండ్రి మల్లేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అప్పు కింద గుంజుకున్న ప్రభుత్వ భూమిని ఇప్పించండి

- సీఐకి మొరపెట్టుకున్న బాధితుడు... ఫిర్యాదు తిరస్కరణ



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వం నిరుపేద దళితులకు ఇచ్చిన భూమిని అప్పు కింద కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దుగ్యాల రమేష్ బలవంతంగా రూ.100లు స్టాంప్ పేపర్‌పై బలవంతంగా కొనుగోలు చేసినట్టు రాయించుకొని గుంజుకున్నాడని బాధితుడు తనుగుల రామానుజం పోలీసులకు,పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశాడు. గురువారం బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన తనుగుల రామానుజం కు 2010లో ప్రభుత్వం దళితులకు లవన్ పట్టా భూమి పంపిణీలో భాగంగా నాకు 20 గుంటలు ఇచ్చిందన్నారు.దానిని పట్టా కూడా చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. నేను ఆటో నడుపుతుండగా ప్రమాదము జరిగి కాలు విరగడంతో కుటుంబ అవసరాల నిమిత్తం కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ దుగ్యాలరమేష్ వద్ద అప్పుగా తీసుకున్న రూ.1,70,000లకు వెంటనే డబ్బులు చెల్లించాలి లేకుంటే ఆ భూమిని నాకు ఇవ్వాలంటూ బలవంతం చేయడంతో విధిలేని పరిస్థితుల్లో కంటతడి పెట్టుకున్నా కూడా నా మొర ఆలకించలేదు. బలవంతంగా 100 రూపాయల స్టాంపు పేపర్ పై అమ్మినట్టు సంతకం పెట్టించుకున్నాడు. ఆ డబ్బులను తిరిగి చెల్లిస్తాను నా భూమిని నాకు ఇప్పించండి అని సీఐ రవి రాజు కు ఫిర్యాదు చేస్తే దరఖాస్తుతీసుకోకుండా తిరస్కరించాడని బాధితుడు కంటతడి పెట్టుకున్నాడు.నాకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టేదారు పాసుపుస్తకం కూడా ఇచ్చింది. నా భూమిని నాకు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుపడుతున్నారని బాధితుడు రామానుజం విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. పరకాల ఏసీపి, జిల్లా కలెక్టర్, కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపాడు.

అభివృద్ధిలో ముందంజలో నిలుపుతా : కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ముందంజలో ఉంచుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలో మలకపల్లి, తాటికాయల, కరుణాపురం గ్రామాలలో కార్యకర్తల సమావేశాన్ని ఆయా గ్రామాల బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో సర్పంచుల సారథ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు వస్తున్నాయని తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు హామీలిస్తుందని అధికారం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్‌పార్టీ ఇవ్వలేదన్నారు కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరినీ ఏకంచేసి కొట్లాడి రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందుగా రాష్ట్రం ఇస్తే తెలంగాణలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకునేవారు కాదన్నారు.కొట్లాడు సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో 9ఏళ్లలో ఎంతో అభివద్ధి జరిగిందన్నారు. సమైక్య రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఉండేదని కేసీఆర్ సీఎం అయిన తర్వాత రైతులకు 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నారన్నారు.తొమ్మిదేళ్ల కాలంలో విద్యుత్ కోసం ఎక్కడ కూడా రైతులు ధర్నాలు చేయలేదని గుర్తు చేశారు. రైతును రాజు చేయడం కోసం అనేక పథకాల అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను నిర్మించి సాగునీరు అందించామన్నారు.

కాళేశ్వరం గోదావరి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి గ్రామాల్లోకి చెరువుల్లోకి కుంటల్లో నింపి రైతులకు నీ అందించమన్నారు. ఒకప్పుడు హర్యానా మహారాష్ట్ర పంజాబ్ రాష్ట్రాల్లో ముందుండే వారి నేడు దేశం గర్వించేలా వరి పంట సాగులో తెలంగాణ మొదటి స్థానంలో ఉండేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నని అన్నారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంగాక రాష్ట్ర అభివృద్ధి గృహలక్ష్మి అందేలా చూస్తారన్నారు. గృహలక్ష్మీ 3000 మంజూరయ్యాయని సీఎం కేసీఆర్ తో స్వయంగా మాట్లాడి మరో మూడు వేల ఇండ్లను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకై పనిచేసిన వారందరికినీ పదవులు వారిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సర్పంచ్ మునిగేల రాజు, మునిగాల యాకోబు, కలకోట అనిల్ కుమార్, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, కడియం యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి : జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

తెలంగాణ ప్రజాభీష్టం మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కానుకగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ రుణాన్ని ప్రజలు తీర్చుకోవాలని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 5వ డివిజన్ శారదా గార్డెన్స్‌లో నిర్వహించిన 6 గ్యారంటీ పథకాలపై మహిళా అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రస్తుతం కేవలం ఒక కుటంబానికే లబ్ది జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజల కష్టాలు చూసి చలించిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ 6 పథకాలను ప్రవేశపెట్టారని అందరు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండినవంబర్ 30న జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని మహిళలను కోరారు. మహిళా శక్తే అండగా ఉంటే ఎంతటి యుద్ధంనైనా గెలవొచ్చుఅని కాబట్టి మహిళలు అందరు సోనియాగాంధీకి అండగా ఉండాలి అని పిలుపునిచ్చారు. స్థానికఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌ని ప్రజలు నాలుగుసార్లు ఓట్లు వేసి గెల్పిస్తే తను ప్రజలకు చేసింది ఏమీలేదని ఇప్పటివారికీ నియోజకవర్గ ప్రజల కనీస అవసరాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, బస్తీల అభివృద్ధి, వరద ప్రభావానికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా ఒక్కటి కూడా నెరవేర్చలేదు అని తనసొంత లాభం కోసం వినయ్ భాస్కర్ పని చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి తనని రాబోయే ఎన్నికలో పశ్చిమ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో తోడు ఉంటానని ఈ నియోజకవర్గంలో తన సొంత నిధులతో ఒక్క కార్పొరేట్‌స్థాయి హాస్పిటల్ ఒక్క స్కూల్ ఏర్పాటు చేసి ఉచితంగా కార్పొరేట స్థాయిలో అందిస్తా అని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారం లో వచ్చిన తరువాత గ్యాస్,పెట్రోల్ నిత్యావసర ధరలను సామాన్యులకు అందుబాటులో లేకుండా చేసారని మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడ్తున్నారు అని అన్నారు. రాబోయే ఎన్నికలో ఈ రెండుపార్టీలకు బుద్ధి చెప్పాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కందికొండ చిన్నరాజ్, ఎస్సీసెల్ రాష్ట్ర నాయకులు హర్షం అశోక్, యూత్ ప్రెసిడెంట్ రేపల్లె రంగనాథ్, కట్ల శ్రీనివాస్, హర్ష అశోక్, కళ్యాణ్ కాంగ్రెస్ నాయుకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయుకు లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో కంటి శిబిరం

హసన్‌పర్తి : కొత్తవాడ శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమములో భాగంగా దర్శన్ కంటి దవాఖాన వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రవీణ్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ మానవుని నిత్య జీవితంలో జ్ఞానేంద్రియలు చాలా ముఖ్యమైనవని వాటిలో కూడా కళ్ళు చాలా ప్రధానమైనవన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మనకి చూపు ఉంటేనే చుట్టూ పక్కల ప్రదేశాలలో ఏం జరుగుతుందో తెలుసుకోగలమన్నారు. కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్, శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఐ రాంకీ, కో-ఆర్డినేటర్ మహేష్, డీన్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేసవిని తలపిస్తున్న ఎండలు

35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు - బయటకు రావాలంటే జంకుతున్న జనం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఋతువుల కాలమానం ప్రకారం సెప్టెంబరుతో వర్షాకాలం ముగిసి అక్టోబర్‌తో చలికాలం మొదలవుతుంది. అక్టోబర్ రెండో వారం నాటికి కూడా రాత్రిపూట కొంత చలి ప్రభావం చూపినను పగలు ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయము 10 గంటలు మొదలు సాయంత్రం నాలుగున్నర వరకు జనం బయటికి రావడానికి జంకుతున్నారు. అత్యవసర పరిస్థితి తప్పితే, మధ్యాహ్నం పూట ప్రజలు బైకులపై ప్రయాణాన్ని వాయిదా వేసుకుంటున్నారు. గత పది రోజుల క్రితం సాధారణ వర్షం కురిసినప్పటికీ పత్తి మొదలగు మెట్ట పంటలలో తేమశాతం ఆరిపోయింది.పత్తి చేలలో తేమశాతం ఆరిపోయి ఎరుపు వాతావరణం ఏర్పడడంతో పత్తి చేలలోని పూత అంతా రాలిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి సౌకర్యం ఉన్న రైతులు పంటలకు నీరు తడి పెడుతున్నారు. ఇటీవల కాలంలో ఒక మంచి వర్షం కురిస్తే బాగుండునని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

పత్తి కోనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల కేంద్రానికి చెందిన ఎడ్ల తిరుపతి పత్తి కొనుగోలు కేంద్రాన్ని కట్టె కోత్త మిషన్ దగ్గర సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు తమ యొక్క పత్తిని పత్తి కేంద్రం వద్ద విక్రయించుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షులు బోయిని శివాల్ స్వామి, గౌడ సంఘ ఉపాధ్యక్షులు బెజ్జం ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ నీలం మోహన్, వివిధ కులాల పెద్దలు ఎడ్ల మల్లేశం, లింగాల వెంకటేశం, కడకంచి రవి, గూటం రవి, బోయిని యాదగిరి (డీఎస్పీ), రుద్ర బోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



సీఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఈనెల 16న జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఎం కేసీఆర్ మహాసభకు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణ సమీపంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో బహిరంగ సభ సన్నాహక సమావేశం జనగామ మండలంమ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో నిర్వహించారు.ఈ సమావేశంలో జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి యాదగిరి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాలన్నారు.గ్రామాల నుండి పెద్దఎత్తున ప్రజలను తరలించాలన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహాసభకు నియోజకవర్గం నుండి లక్షకు పైగా ప్రజలను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐక్యతతో పని చేస్తూ ఏలాంటి వర్గాలకు తావు లేకుండా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జనగామ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జనగామ మార్కెట్ చైర్మన్ బి.సిద్ధి లింగం, ఎంపీపీ మేకల కళింగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి, ఆయా గ్రామ శాఖల బీఆర్ఎస్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా రమేశ్‌కు అవార్డు

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు స్వీకరించిన జనగామ మండలం వెంకిర్యాల గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న దూడల రమేష్‌ను పాఠశాల ఉపాధ్యాయురాలు నల్లా లలిత అధ్యక్షతన అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగామ మండల నోడల్ అధికారి వంగాల రాజేందర్, గ్రామ సర్పంచ్ కీర్తి లక్ష్మీ నర్సయ్య హాజరై మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది మన పాఠశాలలో 12 సంవత్సరాలుగా పనిచేస్తూ పాఠశాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించి పాఠశాల మౌలిక సదుపాయాలను దాతల ద్వారా, సొంత ఖర్చుతో సమకూర్చి పాఠశాలను ఉన్నత స్థాయిలో తీసుకొచ్చి విద్యాభివృద్ధి కృషి చేయడంతో పాటు సామాజిక సేవ చేశారని అన్నారు. వారు చేసిన సేవలకు గుర్తించి ప్రభుత్వం జనగామ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును పురస్కారం అందించిందని పలువురు కొనియాడారు. అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఇది మరింత బాధ్యతలను పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ తాళ్లపల్లి అశోక్ గౌడ్, హై స్కూల్ హెడ్మాస్టర్ విష్ణు, ఉపాధ్యాయులు లలిత,విద్యారాణి, స్రవంతి, నరసింహారెడ్డి, నరేందర్, అనురాధ, జగదాంబ, స్వరూప, ఏఎన్ఎం మౌనిక, ఆశ వర్కర్లు భాగ్యలక్ష్మి, యమునా, మహిళా మహిళా మండలి నాయకులు శ్రీలత, మణెమ్మ, విజయ, దుర్గం మమత, తేలు నవనీత, ఆయాలు ఎలేంద్ర, లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకన్న

నవతెలంగాణ-పాలకుర్తి



గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన పోశాల వెంకన్న గౌడ్‌ను నియమిస్తూ మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు అమరవేణి నర్సా గౌడ్ గురువారం నియామక ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా పోశాల వెంకన్న మాట్లాడుతూ నా ఎన్నికకు సహకారం అందించిన మోకు దెబ్బ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధరాములు గౌడ్, గౌరవ అధ్యక్షుడు ప్రొఫసర్ కట్టాగాని రవీందర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్


- ట్రస్ట్ చైర్మన్ శ్రీకాంత్

నవతెలంగాణ-పాలకుర్తి



పేదలకు అమ్మ చారిటబుల్ ట్రస్టు అండగా నిలుస్తూ చేయూతనందిస్తుందని ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు.మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బైరుపాక రాములు ఇటీవలే మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, 25కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. మృతుడి కుటుంబానికి సహాయం అందించేందుకు సహకరించిన సూర్య ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ జీడి హరిష్, చెరిపల్లి అశోక్ మృతుడి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడిగా లింగనబోయిన శ్రీనివాస్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా లింగనబోయిన శ్రీనివాసును మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ఆదేశానుసారం ముదిరాజ్ మహాసభ మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ నీల రాజు మాట్లాడుతూ ముదిరాజుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొందరు కావాలని ముదిరాజులను రెచ్చగొడుతున్నారని, అది సరైన పద్ధతి కాదని, అవకాశం ఉన్నచోట ముదిరాజ్ నాయకులు ఎమ్మెల్యే ఎన్నికలలో నిలబడితే తాముకూడా మద్దతిస్తామన్నారు. ముదిరాజ్ మహాసభ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా లింగనబోయిన శ్రీనివాస్(ఇప్పగూడెం), మండల ప్రధాన కార్యదర్శిగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మునిగాల రాజు, ఉపాధ్యక్షులుగా పొన్నం నాగరాజు, మారబోయిన రమేష్, అలుగు సమ్మయ్య, కార్యదర్శులుగా కట్ల యాదగిరి, లింగన బోయిన నరేష్, కోశాధికారిగా నీల కుమార్, కార్యవర్గ సభ్యులుగా చిక్కుడు సమ్మయ్య, కట్ల గట్టుమల్లు, పిట్టల కుమారస్వామి, గూడెల్లి రాజు, పొన్నం కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, జిల్లా మత్య సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీల రాజు, మత్స్య సొసైటీ జిల్లా డైరెక్టర్ బూర్లశంకర్, నాయకులు గోనెల రాజయ్య, గోనెల వెంకన్న, మారబోయిన వెంకటేశ్వర్లు, వెంక టయ్య, రాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల కట్టడిలో ఎక్సైజ్ శాఖ విఫలం

- సిండికేటుకు ఎదురే లేదు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-జఫర్‌గడ్

జఫర్‌గడ్ మండలంలో 21 గ్రామాలు ఉన్నాయి. మండల పరిధిలో మూడు మద్యం షాపులు ప్రభుత్వ అనుమతితో నడుస్తున్నాయి. మద్య దుకాణాలు సిండికేట్ ఒకే దగ్గర దుకాణాలు నడిపిస్తున్నారు. వీటికి అనుసంధానంగా గ్రామాల్లో వా డకోటి బెల్ట్‌షాపు నిర్వహిస్తూ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. బెల్ట్ షాపులకు అధిక ధరకు మద్యం విక్రయిస్తూ, వైన్ షాప్ కొచ్చిన ప్రజలకు మ ద్యం లేదని, అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధిక ధరకు విక్రయాలను,మండలంలో బెల్ట్ షాపులు కట్టడి చేయవలసిన ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తుండడంతో దినసరి కూలీలు మద్యానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. వైన్స్ యజమానులు ధరలు కూడా ఇష్టానుసారంగా అమ్ముతూ, బెల్ట్ షాపులను కూడా అధిక ధరలకు మద్యం అమ్మాలని చెప్తున్నారు. మద్యం అమ్మకాలను పిచ్చలవిడిగా అమ్మకుండా చూడాలని మహిళలు వేడుకుంటున్నారు. ప్రజా ప్రతినిధులు కూడా చర్యలు తీసుకోవాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా తయారు అవ్వడంతో ఉదయం నాలుగు గంటలకే బెల్ట్ షాపులలో మద్యం ప్రియులు అధిక ధరలకు మద్యం విక్రయించి జేబులు కొల్లగొట్టుకుంటున్నారు. మద్యం దుకాణాలపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో అప్కారి శాఖ తీరు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దుకాణదారులే బెల్ట్ షాపులు నిర్వహించాలని ప్రోత్సహిస్తున్నారు. మండలంలో సిండికేట్‌గా ఏర్పడి మద్యం విక్రయాలు చేస్తున్నారు. మండలంలో బెల్ట్ షాపులకు ఇతర మండలాల నుండి మద్యం రాకుండా వైన్స్ యజమానులు సిబ్బందిని కూడా రైడింగ్ పంపిస్తున్నారు. మద్యం షాపులలో అధిక ధరల నియంత్రణను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విచ్చలవిడిగా బెల్ట్ షాపులు : రాపర్తి సోమయ్య



గ్రామాలలో బెల్ట్ షాపులు పిచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న ఆప్కారి శాఖ మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వాడకో బెల్టు షాపు అవతారం ఎత్తిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బెల్ట్‌షాపులను అరికట్టవలసిన అధికారులే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. వైన్స్ షాపులు బెల్ట్ షాపులకి అధిక మద్యం విక్రయించి, ప్రజల జేబులు కొల్లగొడుతున్నారని తెలియజేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కాట సుధాకర్, నల్ల తీగల శ్రీనివాస్, ఎస్.కె ఇక్బాల్, సిద్ధం సోమయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను నియంత్రించాలి : సింగారపు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మద్యం మాఫియాను అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ విమర్శించారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ వివిధ గ్రామాలలో వైన్ షాపు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, బెల్టు షాపు వాళ్లు అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ మద్యం ప్రియుల జేబులు గుల్లా చేస్తూనే మరోవైపు వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే వైన్ షాపు యజమానులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపుల దందాను నడిపిస్తుంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని, బెల్టు షాపుల వల్ల గ్రామాలలో ఉదయం నుండి మొదలుకొని రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగుడంతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పాడుతుందని, ఏలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో బెల్ట్ షాపులు వందల సంఖ్యలో వెలుస్తున్నాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సహజీవుగా జరగాలంటే గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు ముసుకు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ సూపరింటెండెంట్ హైమద్ మన్సూరికి అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మున్సిపల్ మెప్మా ఆర్పీలకు సైతం వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఎంసిఎచ్ హాస్పిటల్ జిల్లా మెడికల్ కాలేజీ పరిధిలోకి వచ్చినందున సిబ్బంది నియమాకాలలో హాస్పటల్లో పనిచేస్తున్న సిబ్బందికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వారి న్యాయమైన డిమాండ్లన్నింటినీ ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు బైరపాక శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔవుట్సోర్సింగ్ యూనియన్ నాయకులు బి.ప్రశాంతి, బి.వసంత, ఎం.సమత, ఎం.బాల ఇందిర, ఎం. రామచంద్రం, టి.మహేశ్వరి, సబిత, లావణ్య, స్వరూప, మహబూబి, కృష్ణ వేణి, సరిత, హఫీజ, అమీనా, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా ఎన్నికల అధికారిని తొలగించాలి

- ఎన్నికల చీఫ్ కమిషనర్‌కు అఖిల పక్షం వినతి

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా ఎన్నికల విధుల నుంచి ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్యను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల చీఫ్ కమిషనర్‌కు అఖిలపక్ష నాయకులు విన్నవించుకున్నారు.ఈమేరకు గురువారం హైదరాబాదులోని బూరుగుల రామకృష్ణయ్య భవనంలో రాష్ట్ర చీఫ్ ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ ఐఏఎస్‌ని కలిసి సీపీఎం, కాంగ్రెస్, బిఎస్‌పి పార్టీల అఖిలపక్ష నాయకులు కలిసి జిల్లాలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు వంగాల మల్లారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, బీఎస్పీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్‌లు మాట్లాడుతూ జనగామ జిల్లా ఎన్నికల అధికారిగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ శివలింగయ్య అధికార పార్టీకి ఏజెంట్‌గా అనుకూలంగా, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు.ప్రతిపక్ష పార్టీలకు ప్రజా సంఘాలకు సమస్యలపై వచ్చిన వారికి సమయం ఇవ్వకుండా కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి పరిమితమై విధులు సక్రమంగా నిర్వహించట్లేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే జనగామ జిల్లా కలెక్టర్గా రెండు సంవత్సరాల నుంచి ఉన్నారని లాంగ్ స్టాండింగ్‌గా జిల్లాలో కొనగుతున్నారని వివరించామన్నారు. గతంలో జనగామ జిల్లాలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ తీర్మాణ ప్రతులను పత్రిక ప్రకటనలు ఢిల్లీ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన ప్రతులను కమిషనర్‌కి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు జాయ మల్లేష్, గాజుల రాజు పాల్గొన్నారు.



పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-రఘునాథపల్లి

జనగామ జిల్లాలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. గురువారం హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారుల గల కొమ్మల గేటు వద్ద జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి నేపథ్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రఘునాథపల్లి, లింగాలగణపురం,చిల్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ సిబ్బంది నిత్యం వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండడం జరుగుతుందని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రఘుపతి, వినయ్ కుమార్ ప్రవీణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు

నవతెలంగాణ-లింగాలగణపురం

సీపీఎం పార్టీ సభ్యుల రాజకీయ సైద్ధాంతిక చైతన్యం కోసం మండల స్థాయి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. గురువారంమండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి ప్రారంభించారు. ఈసందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఎం అన్నారు. పాలకవర్గాల తప్పుడు విధానాలను ప్రజలలో ఎండగడుతూ దేశంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించాలని పోరాడుతున్నామని తెలిపారు. పెరిగిన ధరలను నియంత్రించాలని సామాన్యులకు అందుబాటులో నిత్యవసర సరుకుల ధరలు ఉండేల చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ శ్రేణులను మరింత ప్రజా ఉద్యమాలలో ప్రజలకు అండగా ఉండేందుకు కార్యకర్తల్లో చైతన్యం నింపేందుకు ఈ రాజకీయ తరగతులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర సీపీఎం విశిష్టత క్లాసును జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ బోధించారు. మతోన్మాద ప్రమాదం అనే అంశంపై జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి బోధించారు. ఈ శిక్షణ తరగతులలో మండల బాధ్యులు తూటి దేవదానం, మండల కమిటీ సభ్యులు గోసంగి శంకరయ్య, మబ్బు ఉప్పలయ్య, పాలమాకుల భాస్కర్ రమేష్ కడారి శ్రీను పాల్గొన్నారు.



కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తాం : వెంగళరావు

నవతెలంగాణ-కొడకండ్ల



తెలంగాణ రాష్ట్రంలో హరిజన గిరిజన బీసీల బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ స్థాయి నాయకులు నెమరుగొమ్ముల వెంగళరావు అన్నారు.గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నమ్మేస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యమని ఏమైనా ఊరుకు ముగ్గురు నలుగురు కార్యకర్తలకు జేబులు నింపేందుకే అక్కడక్కడ సిసి రోడ్లు డ్రైనేజీ పనులు చేశారు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. మంత్రి అయి ఉండి కూడా ఎక్కడ దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ జరగలేదని దళిత బంధు తూతూ మంత్రంగా అవినీతితో కూరుకుపోయిందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ ఫలాలను ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని ప్రజలకు వివరిస్తూ ఓటు అడగాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి, జిల్లా నాయకులు సోమ నర్సయ్య, మండలాధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు మహేందర్, ఎస్సీసెల్ అధ్యక్షులు బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు రవీందర్, వంశీ సోమేశ్వర్ పాల్గొన్నారు.



ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- అన్ని విభాగాల కమిటీలు అప్రమత్తంగా ఉండాలి
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అహర్నిశలు కృషి చేయాలని పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటెండింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఎన్నికల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గురువారం మండల కేంద్రంలో గల సోమనాథ కళ్యాణ మండపంలో నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గం వివిధ శాఖల పోలింగ్ అధికారులు పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా వివిధ విభాగాల కమిటీలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళికి లోబడి పని చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ నాటికి అన్ని విభాగాల అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటు వేయలేని పరిస్థితిలో ఉన్న వృద్ధులను వికలాంగులను బూతులెవల్ అధికారులు గుర్తించి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేయించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు కార్యాలయాలకు రాజకీయ పార్టీల వాల్ రైటింగ్స్ ఉంటే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ వాహనాలపై రాజకీయ పార్టీల ప్రచారాలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ తీరందాస్ వెంకటేశం, వర్ధన్నపేట ఏసీపీ రఘు చందర్, ఎలక్షన్ డిటి రామారావు, పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ఆర్ ఐలు రాకేష్, శరత్ చంద్రతో పాటు నియోజకవర్గంలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్సైలు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి పరామర్శ


నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని బండ్లగూడెంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మాజీ సర్పంచ్ ముస్కు మల్లా రెడ్డి మరణించారు. గురువారం భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి వారి ఇంటి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటుగా సర్పంచ్ కాటం విజయ కుమార్, పాక్స్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు మధుసుదన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు,నర్సయ్య చల్లా వెంకట్ రెడ్డి, అంతగల్ల రామచందర్, ఉప్పల మధు, శేకర్‌రెడ్డి, గోపాలదాసు ఉపేందర్, మబ్బు కరుణాకర్, మద్దెల మల్లయ్య, రామచంద్ర రెడ్డి, అముడాల లక్ష్మా రెడ్డి,మద్దెల లక్ష్మయ్య, వి.సోమిరెడ్డి, మదికొండ చంద్రా రెడ్డి, ముస్కు లచ్చి రెడ్డి తదితరులు ఉన్నారు.

బతుకమ్మ పండగ ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్

నవతెలంగాణ-పాలకుర్తి



ఈ నెల 14న జరిగే మొదటి రోజు అమావాస్య బతుకమ్మ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని ఊర చెరువు వద్ద ఆడపడుచులు బతుకమ్మలు ఆడుకొను ప్రదేశాన్ని సర్పంచు వీరమనేని యాకాంతరావుతో పాటు పాలకమండలి సభ్యులు గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా యాకాంతారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో లైటింగ్, సౌండ్ సిస్టంలతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, వార్డు సభ్యులు కమ్మగాని రమేష్, వీరమనేని హనుమంతరావు, మామిండ్ల లక్ష్మణ్, కమ్మగాని మంజులమధు, గాదపాక ఎల్లయ్య, బెల్లి యుగేందర్, సలేంద్ర సోమన్న, మూల వెంకటేశ్వర్లు, అనుముల అంజిరావు, పెనుగొండ రమేష్, గాదపాక యాదగిరి, శివరాత్రి సోమయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు 30 మంది ఎంపిక

- అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాస నాగమణి



నవతెలంగాణ-మహబూబాబాద్

సూర్యాపేటలో ఈనెల 25, 26 తేదీలలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు 30 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాస నాగమణి తెలిపారు. గురువారం మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో14, 16, 18, అండర్ 20 బాలబాలికలకు క్రీడా పోటీ నిర్వహించి 30 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెం జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పీఈటీలు జ్యోతి, వెన్నెల బాయ్, విజయ, నిర్మల, ప్రభాకర్, అసోసియేషన్ సభ్యులు వీరన్న, దాక్షి, కృష్ణ, మోర్త ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూత్ ఫర్ సేవా వరంగల్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్స్ గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. సర్కారు పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీ పాషా, అంజయ్య, యాకయ్య, విజయ్ కుమార్, శ్రీధర్, సువర్ణ, కరుణ, హైమ, గౌరీ శంకర్, షౌకత్ అలీ, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ కె.శశాంక్



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కే.శశాంక ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఫారెస్ట్ అధికారి రవికిరణ్‌తో కలిసి ఎన్ఆర్ఈజీఎస్ పనుల పర్యవేక్షణ పై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 9 మండలాల్లో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయాలని ఎన్నికల ప్రవర్తన నియామావాళి ఉన్నందున మండలాల్లో, గ్రామాల్లో కేవలం సాంక్షన్ అయి పెండింగ్‌లో ఉన్న పనులను మాత్రమే త్వరగా పూర్తిచేయాలని ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఇంకా ఏమైనా అత్యవసర పనులకు ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల కనుగుణంగా సాంక్షన్ చేసుకొని పనులను పూర్తి చేయుట జరుగుతుంది కావున ప్రస్తుతం ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేసుకుంటూ వారానికి ఒకసారి వాటి స్థితిని పరిశీలించుకోవాలని అధికారులకు సూచించారు. పూర్తిచేసిన పనుల నివేదికలను రోజు వారీగా తెప్పించుకోవాలని డిఆర్‌డిఏ పిడిని ఆదేశించారు. డిఎఫ్ఓ రవికిరణ్ మాట్లాడుతూ ట్రెంచింగ్ పనులలో రెవెన్యూ అధికారులకు అలైన్మెంట్‌కు సంబంధించిన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని పనులు త్వరగా జరిగేందుకు రెవెన్యూ అధికారులకు సహకరించి పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, డివిజనల్, రేంజ్ అటవీ అధికారులు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.



భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ నియోజకవర్గ సమృద్ధిగా అభివృద్ధి చేసి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా రజాక పాలన సాగించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వెంటే మేము అని బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. గురువారం ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన బీజేపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం, నాయకుడు గడ్డం శ్రీకాంత్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపి, కాంగ్రెస్ విధి విధానాలను వ్యతిరేకిస్తూ 50 మంది యువ నాయకులు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే బానర్ శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఇనుగుర్తి గ్రామ ప్రతినిధులు, పార్టీ ప్రతినిధుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎండి. రహీం, గడ్డం శ్రీకాంత్, వనం సంపత్, గుండ్లపల్లి పవన్ ,కొత్తూరు రాకేష్, పింగిలి రాజు, కొత్తూరు రాకేష్, శ్రీధర్,బుర్ర శ్రీకాంత్, తాళ్లపల్లి సందీప్,చిన్నాల సాంబరాజు, హర్షవర్ధన్, ఎం.డి. రజాక్, ఎండి.ఆసిఫ్, ఆదిత్య గణేష్, ఎండి ఇర్ఫానా, దుంపల రోహిత్, కొంకటి మహేష్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, కేసముద్రం పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి గండు నాగన్న గౌడ్, లాలు తండా సర్పంచ్ బానోత్ రామన్న, బీఆర్ఎస్ నాయకులు నవనందుల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఇనుగుర్తి మండల యూత్, సోషల్ మీడియా ఇన్చార్జి దార్ల భాస్కర్‌లు పాల్గొన్నారు.

వైద్యానికి పీఆర్‌టీయూ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నర్సింహులపేట



మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ రమేష్ దంపతుల కుమారుడు తలసేమియా వ్యాధితో బాధపడుతూ, బోన్ మ్యారో సర్జరీ వైద్య ఖర్చుల నిమిత్తం పిఆర్టియు మండల శాఖ ద్వారా సేకరించిన నిధులు 41 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గురువారం ఎమ్మార్సీలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్మోహన్‌రావు, పిఆర్టియు మండల అధ్యక్షులు పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు. మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్థిక సహకారం అందించినటువంటి ప్రాథమికసభ్యు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రసాద్ రాజు, రామచందర్, కరుణాకర్, శ్రీకాంత్, సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు. మా కుమారుడి సమస్యను తెలుసుకొని వైద్య ఖర్చులకు సహాయం అందించినందుక ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన ముద్దం విక్రమ్ రెడ్డి

- రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని అమ్మాపురం ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో విక్రమ్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ఎంపీటీసీగా గెలిచిన విక్రం రెడ్డి గత కొంతకాలంగా ఏ పార్టీలో చేరకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమ శిఖరం, విక్రమ్ తండ్రి ముద్దం శ్రీనివాస్ రెడ్డి అకాలంగా మృతి చెందగా ఆయన పేరిట ఎమ్మెస్సార్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలిచారు. తండ్రి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన విక్రం రెడ్డి పేద ప్రజల సమస్యలపై పోరాడారు.ఇటీవల కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో భేటీ అయిన విక్రం రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని నమ్మి ఆ పార్టీలో చేరారు. విక్రం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మి ప్రజాసేవ కోసం పార్టీలో చేరినట్లు తెలిపారు. హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. విక్రం రెడ్డితో పాటు తొర్రూరు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ నరుకుటి గజానంద్ సైతం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమరాజ శేఖర్,సీనియర్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కందాడి అశోక్ రెడ్డి, నాయకులు రాంబాబు, మిత్తింటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై దాడులు - మద్యం సీజ్

నవతెలంగాణ-గార్ల



మండలంలోని మర్రిగూడెం, బుద్దారం గ్రామ పంచాయతీలలో గురువారం పోలీసులు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన 9500 వేల రూపాయల విలువగల మద్యం సీజ్ చేసి నిందితుడు బోడ మంగ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.రాష్ట్రంలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బెల్టు షాపులను తనిఖీలు చేశారు. మండలంలో అక్రమంగా మద్యం కలిగి ఉంటే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

రోడ్డెక్కని ప్రచారం..?

రహస్యమంతనాలు... కులాల వారీగా... సంఘాల వారీగా... వివరాల సేకరణ.. వరుసగా సమాలోచనలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటికీ రాజకీయ పార్టీల్లో హడావుడి కనిపించడం లేదు. తెరచాటు రాజకీయాల్లోనే మునిగి తేలుతున్నారు. బహిరంగ ప్రచారానికి హంగు ఆర్భాటానికి దూరంగా ఉంటున్నారు.ఇప్పటికే కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి వాల్ పోస్టర్లతో పాటు వాల్ రైటింగ్ రాశారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు తెరచాటుగానే ప్రచారానికి తనవర్గీయులను పురమాయించారు. ప్రధానంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గిరిజన దళిత బీసీలు మూడు రకాల ఓటర్లు ఉన్నారు. దళిత గిరిజనులు కాసేపు పక్కన పెడితే బీసీల ఓట్ల కోసం నాయకులు తన వ్యూహరచన సిద్ధం చేశారు. టిఆర్ఎస్ పార్టీలో దళితులకు దళిత బంధు, గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేశారు. బీసీలకు ప్రత్యేకంగా ఎలాంటి పథకాలు లేకుండా పోయాయి. ఈ క్రమంలో బీసీల ఓటు బ్యాంకును కొల్లగొట్టడం కోసం రాజకీయ నాయకులు వారిని కుల సంఘాల వారీగా విభజించి తాయలాలిచ్చి మంచిగా చేసుకోవడానికి వ్యూహరచన చేశారు. ఇందులో భాగంగానే టిఆర్ఎస్ నాయకులు జిల్లా, మండల స్థాయిలో బీసీ ఓటర్ల నాయకులను అధ్యక్ష, కార్యదర్శులను ప్రధాన ఓటు బ్యాంక్ కలిగిన నాయకులు వివరాలు సెల్ఫోన్ నెంబర్లు సేకరించి నమోదు చేసుకుంటున్నారు.ప్రధానంగా ఒక్కొక్క సంఘానికి ఒక్కొక్క అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులతో మంతనాలు సమాలోచనలు చేస్తున్నారు. ఓటు బ్యాంకు ఉన్న ముదిరాజులు గంగపుత్ర మున్నూరు కాపులు, కుమ్మరి, గౌడ కమ్మరి, వెలమ రెడ్డి, బంజర, వడ్డెరి, కంసాలి,వడ్రంగి, విశ్వ బ్రాహ్మణులు, నాయిబ్రాహ్మణులు, చాకలి,మంగలి, వైశ్యా,పెరక సంఘాల నాయకుల సెల్ ఫోన్ నెంబర్లు సేకరిస్తున్నారు. అలాగే కల్లుగీత కార్మిక కార్మిక సంఘాలు నాయి బ్రాహ్మణ సంఘాలు, విశ్వబ్రాహ్మణ సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉపాధ్యాయ ఉద్యోగ వ్యాపార సంఘాలు ఎన్జీవోలు మహిళా సంఘాలు వివరాలు సెల్ఫోన్ నెంబర్లు అధ్యక్ష కార్యదర్శుల పేర్లు సేకరించడంలో నిమగ్నం అయ్యారు.ఆయా సంఘాల నాయకులను ముఖ్య ప్రధాన అభ్యర్థులను మచ్చిక చేసుకుని కుల సంఘాలకు భవనాలు సామాజిక వర్గానికి ఉపయోగపడే విధంగా హామీల వర్షం కురిపించడానికి సిద్ధమవుతున్నారు. ప్రధానంగా వ్యాపార సంఘాల అయినా రైస్ మిల్లర్లు ఫర్టిలైజర్ అసోసియేషన్లు కిరాణా మర్చంట్‌లో బియ్యం, బెల్లం వ్యాపారులు, వైద్య, న్యాయవాద, స్వచ్ఛంద సేవా సంస్థలు, యువజన, విద్యార్థి, నిరుద్యోగ, అధ్యాపక సంఘాలు తదితర అన్ని రకాల సంఘాల వివరాలు పేర్లను నమోదు చేసుకుని సేకరిస్తున్నారు. ప్రచారం రోడ్డు ఎక్కక ముందు తెరచాటుగా చాప కింద నీరు లాగా అన్నిరకాల సంఘాలను తమ ఆధీనంలో ఉంచుకోవడం కోసం ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ పోలింగ్ షెడ్యూల్ వచ్చినప్పటికీ రాజకీయ పార్టీల్లో ఇంకా స్తబ్దత వీడలేదు. అధికార టిఆర్ఎస్ అభ్యర్థిగా బానోత్ శంకర్ నాయక్‌ను ప్రకటించగా కాంగ్రెస్ నుంచి అభ్యర్థుల ప్రకటన ఇంకా రాలేదు. కాంగ్రెస్ టికెట్ కోసం పోటీ పడుతున్న డాక్టర్ భూక్య మురళి నాయక్, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ ఢిల్లీకే పరిమితమయ్యారు.బిజెపి నుంచి హుస్సేన్‌తో పాటు మరో అభ్యర్థి రవీందర్ నాయక్ బలంగా వినిపిస్తుంది. మద్దతుగా ప్రచారం నిర్వహిస్తే ఖర్చును తట్టుకోవడం కష్టమని భావించిన రాజకీయ పార్టీలు తెరచాటుగా చాప కింద నీరు లాగా ప్రచారం నిర్వహిస్తున్నాయి.

బీఆర్ఎస్, కేసీఆర్‌ను ఓడించండి

- అందరినీ హోల్‌సేల్‌గా మోసం చేసిన కేసీఆర్
- జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను హెూల్సేల్‌గా మోసం చేసిన కేసీఆర్‌ను ఓడించి ఫామ్ హౌస్‌కి పంపించాలని జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి పిలుపు నిచ్చారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ స్థానిక దాస్యం రామ్మూర్తి ప్రాంగణం వీరభవన్‌లో నిర్వహించారు.ఈ వర్క్‌షాప్‌కు పెరుగు కుమార్ అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయ సారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ పాలన తుది దశకు వచ్చిందని అన్నారు. కేసీఆర్‌ను గద్దె దింపడానికి ప్రజలు నవంబర్ 30వ తేదీన ఎదురుచూస్తున్నారన్నారు. ఈ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను అందరినీ హోల్‌సేల్‌గా మోసం చేసిన కేసీఆర్‌కు ఇక ఫామ్ హౌస్ గతి అని, రాష్ట్రంలో నిజం తరహాలో కుటుంబ పాలన కెసిఆర్ సాగిస్తున్నారని అన్నారు. దళిత బంధు, గృహలక్ష్మి, బీసీ రుణాల పేరిట మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని బిఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుందని, బిఆర్ఎస్ పార్టీకి 10 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి బిజెపి కలలు కంటుందని, కానీ ఈ మతోన్మాద బిజెపిని ప్రజలు నమ్మరని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలను ఇంటికి పరిమితం చేస్తామని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సీపీఐ పోరాటాలు ఆగవని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమార్,రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న,మామిండ్ల సాంబ లక్ష్మి,కట్లోజు పాండురంగాచారి,తండా సందీప్, వెలుగు శ్రావణ్,నల్రా శ్రావణ్, భానోత్ లింగానాయక్, రమేష్, రవీందర్,మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

కళల ద్వారా ప్రజల్లో చైతన్య తీసుకురావాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి

సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

సమాజాన్ని ప్రజలను చైతన్యం చేసే వ్యక్తి కళాకారులకే ఉందని ప్రజా కళాకారులు తమ సహజ సజనాత్మక నైపుణ్యాలతో ఆటపాటలతో కళా నైపుణ్యంతో ప్రజలను చైతన్యం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మహబూబాబాద్ ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సమావేశం పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో అలవాల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో, రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపిలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందకుండా తమ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని విమర్శించారు. దళిత బంధు, గృహలక్ష్మి బిసి బంధు, డబుల్ బెడ్ రూమ్ పథకాలను అధికార పార్టీ కార్యకర్తలకు ఇస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. అర్హత కలిగిన పేదలను గ్రామసభల ద్వారా గుర్తించి లబ్ధిదారులు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ధరల నియంత్రణ చట్టాలను నీరు కార్చి కృత్రిమ కొరతను సృష్టించి పేదలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. కలల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి పాలకవర్గాల దుర్నీతిని ప్రజల్లో ఎండగట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా నిర్మాణ బాధ్యులు సుర్ణపు సోమయ్య, జిల్లా కన్వీనర్ నక్క సైదులు, జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాసు, కొమ్ము శ్రీనివాసు, బోర స్వామి, జంగం ఉప్పలయ్య, పర్వీన్, భాను తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీలకు స్థానం లేకుండా చేయాలి..!

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ



డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు స్థానం లేకుండా చేయాలని బిఆర్ఎస్ చేతిలో వారికి మరో సారి చావు దెబ్బ తప్పదని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక నవీన్ రావు గెస్ట్ హౌస్‌లో డోర్నకల్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ నేను ఒకసారి చెప్తే వందసార్లు చెప్పినట్టుగా కార్యకర్తలు నాపై నమ్మకంతో పనిచేయడం నా అదృష్టమన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులను ప్రకటించడానికి ధైర్యం చాలటంలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు వర్గ విభేదాలు పక్కనబెట్టి ఐక్యమత్యంతో పని చేయాలని. ఎన్నికల్లో గెలిచినంక అందరికీ అన్ని విధాలుగా పదవులు వచ్చే విధంగా సీఎం కేసీఆర్ చూసుకుంటారన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర, వైస్ ఎంపీపీ గాదే అశోక్‌రెడ్డి, టిఆర్ఎస్ యువ నేత డీఎస్ రవిచంద్ర, నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగిని చితక బాదిన కానిస్టేబుల్..?

- చర్య తీసుకోవాలని స్టేషన్‌లో ఫిర్యాదు..

నవతెలంగాణ-మరిపెడ



ప్రభుత్వ ఉద్యోగి చితకబాదిన సంఘటన మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గురువారం బాధితుడు ఎస్‌కె మహబూబ్, నర్సింహాలపేట మండలం మంచ్య తండ మండల ప్రాథమిక పాఠశాల యందు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. బుధవారం విధి నిర్వహణలో భాగంగా ఎస్‌టిఓ ఆఫీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఓ ఫైనాన్స్ విషయంలో వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న రహీం అనే వ్యక్తితో నాతో గొడవపెట్టుకున్నారని మహబూబ్ పేర్కొన్నారు. గల్ల పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు గుంజకొచ్చి యాకుబ్ అనే హెడ్ కానిస్టేబుల్‌కు నన్ను అప్పజెప్పారు. అంతేగాక అతనికి కొన్ని డబ్బులు ఇచ్చి చితకకొట్టండి అంటు హుకుంజారీ చేశారు. దీంతో కానిస్టేబుల్ నాపై లాఠీకర్రతో నా మోకాలు చిప్ప పగిలేటట్టు కొట్టి తీవ్రంగా గాయపరిచారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర గాయాలతో నేను గురువారం వరంగల్ ఎంజీఎం శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. మోకాలు చిప్ప పగిలి గాయాలతో వచ్చి నాపై అకారణంగా దాడి చేసిన రహీం, అట్లాగే నన్ను కొట్టిన హెడ్ కానిస్టేబుల్ యాకుబ్ ఖాన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే విషయంపై విలేకరులు స్థానిక ఎస్సై ని వివరణ అతనిపై చర్య తీసుకుంటామని, పై అధికారులకు రిపోర్ట్ చేస్తామన్నారు. చిత్రహింసలకు గురిచేసిన బాధితులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

చిరుధాన్యాలతో ఆరోగ్య పరిరక్షణ

- నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్

నవతెలంగాణ-పెద్దవంగర

ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో చిరుధాన్యాలు ఎంతో దోహదపడతాయని నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాబార్డ్ సహకారంతో లక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిల్లెట్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎస్బీఐ మేనేజర్ కుమారస్వామి, లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈఓ లలితతో కలిసి మాట్లాడారు. మండలంలోని పెద్దవంగర, వడ్డెకొత్తపల్లి, చిట్యాల గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు మిల్లెట్స్ తయారీ పై గతంలో శిక్షణ ఇచ్చారు. మిల్లెట్ తయారీకి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించి, మహిళలకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. పూర్వం చిరుధాన్యాల ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన జీవనం గడిపారని పేర్కొన్నారు. మహిళలు మిల్లెట్ తయారితో పాటుగా, మార్కెటింగ్ అంశాలపై దృష్టి సారించి ఆర్థికంగా స్థిరపడాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అందజేస్తాం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎఐసిసి, టిపిసిసి నిర్ణయించిన మేరకు జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు వేం.నరేందర్ రెడ్డి ఆదేశానుసారం, మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలో సోనియా గాంధీ ప్రకటించిన 6 (గ్యారెంటీ కార్డులను) పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని నిర్ణయించిన మేరకు కేసముద్రం మండలం తిమ్మంపేట జిపి, భూక్యారం తండా జిపి , తౌర్య తండా జిపిలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌ని అధికారంలో తెచ్చి కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిట్ట గడుపుల యాకూబ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిట్ల సంపత్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నేతాజీ, మాజీ ఎంపీటీసీ ముంజాల శ్రీనివాస్, జాటోత్ రమేష్, గుగులోతు. రాము, బాబూలాల్, భూక్య దేవేందర్, నూనావత్ సురేష్, జాటోత్. సంతోష్, శ్రీనాథ్, రియాజ్, మోడం దినేష్, భానోత్ వెంకన్న, మాజీ ఎంపిటిసి గుగులోత్ కిషన్, భూక్య బిచ్చ, లకావత్ లాల, మూడవత్ రెడ్డి, మూడవత్ రామచంద్రు, మాలోతు హరియా, సామ్య, హటియ పాల్గొన్నారు

క్రీడలతో మానసిక ఉల్లాసం : ప్రిన్సిపల్ సునీత

నవతెలంగాణ-మరిపెడ



విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని టీఎస్ డబ్ల్యుఆర్ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సునీత అన్నారు. క్రీడలకు తరలి వెళుతున్న విద్యార్థుల వాహనాన్ని జండా ఊపి ఆమె ప్రారంభించారు. గురువా రం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని టీఎస్ డబ్ల్యూఆర్ బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థినిలు రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించే 9వ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ క్రీడాపోటీల్లో పాల్గొనడానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాల్లో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

రవిరాల గ్రామ యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రావిరాల గ్రామంలో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బానోతు వీరభద్రం తెలిపారు. మండల కేంద్రంలో గ్రామ కమిటీని గురువారం ఎన్నిక కార్యక్రమాన్ని నియమించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని వారు చేసిన కార్యక్రమాలు చాలా ఉన్నందున వీరికి ఈ పదవులను కట్టబెడుతున్నామన్నారు. గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా దిండు యాకాంతం, ఉపాధ్యక్షులుగా ఆరే తరుణ్, ప్రధాన కార్యదర్శిగా కనుకుంట్ల శ్రీకాంత్, సభ్యులుగా పబ్బా సూర్యప్రసాద్, కత్తుల ఉమేష్‌లను ఏకాగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. నూతన యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలో యూత్ సభ్యులు అందరూ ఏకం చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాస వెంకటరెడ్డి, కత్తుల యాకయ్య, కత్తుల కృష్ణమూర్తి, ధిండు రఘుపతి రేఖ అశోక్‌లు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా విక్రమ్

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని జగ్నాతండా గ్రామానికి చెందిన గూగులోతు విక్రమ్ నాయక్‌ను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్, సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్, సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల నాయకులు అభిరామ్ నాయక్, రమేష్ నాయక్, మంగీలాల్ నాయక్ పాల్గొన్నారు.

పలువురు బైండోవర్



నవతెలంగాణ-గార్ల

నవంబర్ 30వ తేదీన రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పలువురిని బైండోవర్ చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను మండలంలో శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని పలువురిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. మండల ప్రజలు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

● జడ్పీ సీఈఓ విజయలక్ష్మి

నవతెలంగాణ-చిట్యాల:

రానున్న ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని జెడ్పి సీఈవో విజయలక్ష్మి అన్నారు శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ సుమన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓటరు ఎన్నికల విషయాలపై సమీక్ష సమావేశాన్ని వివిధ రాజకీయ పార్టీలతో అధికారులతో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి సీఈవో మండల స్పెషల్ ఆఫీసర్ ఎలక్షన్ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ నవంబర్లో జరిగే ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు అలాగే అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా ఎలక్షన్ నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య పోలీసులు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ సిపిఐ ఎంఎల్ మండల నాయకులు రవీందర్రావు గూట్లో తిరుపతి బుర్ర వెంకటేష్ రజినీకాంత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా సంతోష్ నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా కొండగోర్ల సంతోష్ ను నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ .గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు మహాదేవ పూర్ మండల కేంద్రం లోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు ఆలీమ్‌ఖాన్,సండ్రుపల్లి సర్పంచ్ సురేందర్‌లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి: ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు ప్రత్యేక కషి చేస్తుందని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన పి ఆర్ టి యు జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా పి ఆర్ టి యు ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ,రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ గడిచిన రెండు సంవత్సరాల్లో జిల్లా సంఘం చేపట్టిన కార్యక్రమాలు, చేసిన ప్రాతినిధ్యాలను నివేదిక రూపంలో సభలో ప్రవేశ పెట్టి ఆమోదించుకున్నారు. ఈ సందర్భంగా రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ..1971 సంవత్సరం నుండి సంఘం పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు ఏర్పాటై, ఈనాడు సుమారు 80,000 మంది శాశ్వత సభ్యులతో రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరి సమస్యలను పరిష్కరిస్తూ, ఇటు ప్రభుత్వ పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్స్," కజీబీవీలు వివిధ సొసైటీల కింద పనిచేస్తున్న గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరింపజేస్తూ సర్వ శిక్ష అభియాన్ కింద పని చేస్తున్నటువంటి కేజీబీవీ, ఐఈ ఆర్పి, పిటిఐఎం, ఐఎంఎస్, కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్లు, అటెండర్లు, సీఆర్పిలుతో సహా ప్రతి ఒక్క ఎస్ఎస్ఏ ఉద్యోగి యొక్క సంక్షేమం కొరకు పనిచేసే ఏకైక పరిష్కార వేదిక పిఆర్టియు సంఘం మని తెలిపారు. పిఆర్టియు సంఘాన్ని నమ్ముకోండి, మీయొక్క ప్రతి సమస్యను పరి ష్కరించే బాధ్యత సంఘం భుజాననెత్తు కుంటుందని, ఎన్నికల కోడ్ తాత్కాలికమైనదేనని ఎన్నికల కోడ్ ముగించిన వెంటనే పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించుకునే దిశగా సంఘం కార్యచరణ రూపొంది ంచబోతున్నదన్న విషయాన్ని తెలిపారు.. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్... మాట్లాడుతూ రాష్ట్రంలోనే కేజీబీవీ పాఠశాలలో



పనిచేస్తున్న సిఆర్టి లందరికి మినిమం టైమ్స్ వర్తింపజేస్తూ వారికి హెల్త్ కార్డులు మంజూరు చేపిస్తామని తెలిపారు.. రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ...రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బదిలీల -పదోన్నతుల షెడ్యూలు ఇప్పించిన విషయం మీకు అందరికీ తెలిసిందేనని కానీ ఉపాధ్యాయులలో కొందరు గిట్టని వారు, వ్యక్తిగతంగా కేసులు వేయడం వల్ల, బదిలీలు పదోన్నతుల ప్రక్రియకు కొంత ఆలస్యం జరుగుతున్నదని, అతి తొందరలోనే ప్రభుత్వంతో మాట్లాడి కోర్టులో పెండింగ్ లో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకొని, ,షెడ్యూల్ ప్రకారంగా బదిలీలు పదోన్నతుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.. పిఆర్టియు సంఘం గత 52 సంవత్సరాలుగా ఎన్నో సమస్యలను సాధించి పెట్టిందని ఒకటి రెండు సమస్యలు కొంత ఆలస్యం అయితే ఎవ్వరూ ఉపాధ్యాయులు ఆందోళన చెందకూడదని పిఆర్టియు సంఘం ఎప్పుడు ఉపాధ్యాయుల సంక్షేమ కొరకే పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తూ మెజారిటీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడానికి కషి చేస్తున్నదని అతి త్వరలోనే పెండింగ్‌లో ఉన్నటువంటి అన్ని రకాల పెండింగ్ బిల్లులను మంజూరు చేపించే బాధ్యత సంఘమే తీసుకుంటదని తెలిపారు...ఉపాధ్యాయులు ఎవరు ఆందోళన చెందకూడదని ఉపాధ్యాయులందరి పక్షాన కొట్లాడే ఏకైక సంఘం పి ఆర్ టి యు అని,మీరందరూ సంఘాన్ని బలోపేతం చేస్తే చాలు,ఏ ప్రభుత్వం ఉన్నా సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత పూర్తిగా మన సంఘమే తీసుకుంటదన్న విషయాన్ని గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో 40 మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు సన్మానము తో పాటు, యుటిఎఫ్, ఎస్ టి యు, తెలంగాణ పిఆర్టియు లాంటి వివిధబిసంఘాల నుండి ప్రధాన బాధ్యులు రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్సీల సమక్షంలో ఈరోజు సంఘంలో చేరడం శుభ పరిణామం.ఇదే స్ఫూర్తితో వివిధ సంఘాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు సంఘంలో సభ్యత్వాలను స్వీకరించి సంఘ నిర్మాణానికి సంఘ పటిష్టతకు తోడ్పడాలని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష -ప్రధాన కార్యదర్శులు, రవీందర్ రెడ్డి - గఫార్ లు, హనుమకొండ జిల్లా అధ్యక్ష -ప్రధాన కార్యదర్శులు , మండల తిరుపతిరెడ్డి -పలిత శ్రీహరి, భూపాలపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు మండల రవీందర్ రెడ్డి, దేవులపల్లి సత్యనారాయణ, మాజీ కరీంనగర్ జిల్లా బాధ్యులు రాఘవరెడ్డి, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ లతోపాటు మహిళా అసోసియేటెడ్ అధ్యక్షురాలు బిల్ల విజయ, బాసాని రజిత, వివిధ మండలాల అధ్యక్ష -ప్రధాన కార్యదర్శులు రాజ్ కుమార్,హరి ప్రసాద్, దాకర్,సాంబమూర్తి,భగవాన్ రెడ్డి, శీనివాస్ , రఘునాథ్ రెడ్డి, ఊగెందర్, నాగరాజు, రాజయ్య, హకీమ్,సునీల్, రవీందర్, సురేష్, రవినాయక్, రాంసింగ్, రాజయే, దేవేందర్, అరుణ్ రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కష్ణమోహన్, కుమారస్వామి, రమేష్, లింగమూర్తి, సాంబమూర్తి, రాజీ రెడ్డి, తదితర రాష్ట్ర ,జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు జిల్లాలోని ప్రాథమిక సభ్యులందరూ పాల్గొన్నారు.

వరిలో అగ్గి కాటుక తెగులు నివారణకు చర్యలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



వరి పంటలో ప్రస్తుతం అగ్గి కాటుక తెగులు ఉధృతిని అరికట్టేందుకు రైతులు నివారణ చర్యలు చేపట్టాలని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అన్నారు. గురు వారం మండలంలోని మచ్చాపురం గ్రామంలో వరి, పామ్ ఆయిల్ సాగు వ్యవసాయ క్షేత్రాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ ప్రాంతంలో చలి వాతావరణము ఉన్నందున వరి పంటలో అగ్గి తెగులు, కాటుక తెగులు విస్తారంగా వ్యాపించే అవకాశం పుష్కలంగా ఉందని అన్నారు. ఈ తెగుళ్లను సకాలంలో గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆకులపై మచ్చలు ఏర్పడి సకాలంలో నివారణ చర్యలు చేపట్టినట్లయితే పైరు కుంగిపోయి కోలుకోకుండా అవుతుందని దీనివల్ల రైతులు నష్టపోతారని అన్నారు. అగ్గి తెగులు నివారణకు ఎకరానికి ఐసో ప్రోతిలిన్ అనే మందును ఎకరానికి 300 మిల్లీలీటర్లు లేదా కాసు గా మైసిన్ అనే మందును ఎకరానికి 500 మిల్లీలీటర్లు చొప్పున పిచికారి చేసినట్లయితే ఈ తెగుల్లను సమర్థవంతంగా నివారించవచ్చని అన్నారు. అదేవిధంగా కాటుక తెగులు ను కూడా సకాలంలో గుర్తించి నివారించుకోవాలని లేనియెడల గింజ మచ్చ ఏర్పడి నాణ్యత తగ్గి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఈ తెగులు నివారణకు స్పైరోమైసిన్ 200 యం. యల్ తోపాటు ప్రొఫికోనజోల్ 200 మిల్లీలీటర్లు ఎకరానికి పిచికారి చేసినట్లయితే ఈతకులను సమర్థవంతంగా నివారించవచ్చని అన్నారు. ప్రస్తుత దశలో పామ్ ఆయిల్ సాగులో పెంకు పురుగు (రైనోసారస్) ఆశించి ముగిస్తానంలో రంధ్రం చేసి పంట నష్టం కలిగిస్తోందని అన్నారు. పెంకు పురుగు నివారణకు గాను రైతులు ఎకరానికి ఒకటి చొప్పున లింగాకర్షణ బుట్టలను అమర్చి పురుగును నివారించుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్లు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ యు నాగేశ్వరరావు, డాక్టర్ కే శ్రావణ్ కుమార్, డాక్టర్ వై ప్రశాంత్, డాక్టర్ జి పద్మజ తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి గోపాల్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

టిఓఎస్ఎస్ పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ములుగు



అక్టోబర్ 16వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించ బోతున్నటువంటి టిఓఎస్ఎస్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. పరీక్షల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వీటిలో జిల్లా మొత్తంలో 237 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లకి,డీఈవో తగు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎవరికీ కూడా ఎటువంటి మొబైల్ ఫోన్ లు, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదనీ, ప్రతీరోజూ ప్రశ్నపత్రాల సీల్, ఓపెన్ చేయడం , వితరణ చేయడం, జవాబు పత్రాలను సీల్ చేయడం వంటి ముఖ్యమైన పనులన్నింటిని సిసి కెమెరాలో నమోదు అయ్యేలా పనులు చేయాలన్నారు. ఇన్విజిలేటర్లకు పరీక్ష ప్రారంభానికి ఒకరోజు ముందుగానే సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేయవలెననీ, సమయసారిణి ప్రకారం పరీక్షా విధులు నిర్వహించాలనీ, టిఓఎస్ఎస్ పరీక్షల ఏర్పాట్లలో భాగంగా నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా షెడ్యూల్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయంలో బస్సులు ఎక్కువగా నడిపి విద్యార్థులకు సహకరించాలని ఆర్టీసీ వారిని కోరారు. విద్యార్థులు ఎవరు కూడా పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రిక్ పరికరాలు ఏవి కూడా తీసుకురాకూడదని వారు తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో చాలా అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ అప్పని జయదేవ్, జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య, అదనపు ఎస్పీ సదానందం, డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రమ్ రాజ్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, తపాలా కార్యాలయ సిబ్బంది, జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రావణాసుర వధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించే రావణాసుర వధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కమిటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్ పిలుపునిచ్చారు. దసరా పండుగను పురస్కరించుకొని ములుగులో గత 23 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న రావణాసుర వధ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం స్వాగత నిర్మాణ సమితి గురువారం గుడెప్పాడ్ ఎస్ఎస్ఆర్ లో సమావేశం నిర్వహించారు. రావణాసుర వధ కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఆహ్లాదంగా విజయవంతం చేయడం కోసం నిర్మాణ సమితి సభ్యులు దీర్ఘంగా చర్చించి అందరూ కలిసికట్టుగా పనిలో నిమగ్నం కావాలని, అదేవిధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ప్రజలందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్, ఆహ్వాన సమితి ఇంచార్జ్ ఇంచార్జ్ డాక్టర్ సుతారి సతీష్, దుబాసి రమేష్, పాలడుగు రతన్, భాగవతల నరసింహమూర్తి, సైకం శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, తుమ్మ పిచ్చిరెడ్డి, సముద్రాల రఘు, సుంకరి రాఘవేంద్రరావు,సుంకరి రవీందర్, కాపిడి సంపత్, కర్ర రాజేందర్ రెడ్డి, వేల్పుల సత్యం, తోట వీరస్వామి, చింతనపుల బిక్షపతి, కర్ర రాజేందర్ రెడ్డి, కనుకుల చంద్రారెడ్డి, ఇమ్మడి ఓదెలు, ఓదెల రవీందర్, ఆర విజేందర్, గంగిషెట్టి శ్రీనివాస్, నూక శివశంకర్, పద్మాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భరత్ కుమార్, బైకనీ సాగర్, మోహన్ రావు, గంద్రకోట రవీందర్, అంకం దేవేందర్, శీలమంతుల నరసింహ చారి, చంద్రప్రకాష్, సిద్దగోపాల్, సత్తు రామనాథం తదితరులు పాల్గొన్నారు.

గిరిజన అభ్యర్థులకే సీఆర్‌టీ పోస్టులు భర్తీ చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇతర జిల్లాలలోని అభ్యర్థులతో నింపడానికి వ్యతిరేకిస్తూ స్థానిక అభ్యర్థులు సిఆర్టి పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ఏవో మహేష్ బాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికేతర అభ్యర్థులను భర్తీ చేయడం నిలిపివేయకపోతే దసరా సెలవులు అనంతరం ఆశ్రమ పాఠశాలల ముందు టెంట్లు వేసి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొరిగా. కిరణ్ కుమార్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ జిల్లా నాయకులు పొలం. చిన్న రాజేందర్ నాయకపోడ్ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య మరియు కుడుమేత చిన్న సమ్మయ్య, బొబ్బిలి రాజయ్య. గాదె శ్రీను నిరుద్యోగులు తదితరులు ఉన్నారు.

ఆగిన గృహలక్ష్మీ..? మండలంలో దరఖాస్తులు..2753

● అర్హులుగా గుర్తింపు.2251

● పక్కన పెట్టిన దరఖాస్తులు 502

నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెల్లో సొంత స్థలం కలిగిన పేదలకు గృహలక్ష్మీ పథకం కింద రూ.3 లక్షలు పూర్తి సబ్సిడీ కింద ఇవ్వనున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా వచ్చాయి.గత ఆగస్టులో వారం రోజుల పాటు తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని 15 గ్రామాల ప్రజలు మొత్తం 2753 దరఖాస్తులు చేసుకున్నారు.ఆతరువాత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు రెండు వారాల పాటు ఆయా గ్రామాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి 2251 మందిని అర్హులుగా గుర్తించారు.మిగిలిన 502 దరఖాస్తులు నిబంధనల ప్రకారం లేవని పక్కన పెట్టారు. అర్హత కలిగిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశారు.ఇటీవల ఈ ప్రక్రియ పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదించారు.వారి ఆదేశాల మేరకు వాటిలో అర్హులైన దరఖాస్తు దారుల వివిధ ధ్రువ పత్రాలను క్షేత్రస్థాయికి వెళ్లి పున:పరిశీలించారు.ఈ సందర్భంగా అన్ని విధాలుగా సరిగ్గా ఉన్నాయా.? లేదా.? అనేది క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అయితే అర్హుల జాబితాను గ్రామాల వారిగా విభజన పూర్తి స్థాయిలో చేయకపోవడం గమనార్హం.మండల పరిధిలో మొదటి విడతగా సుమారుగా 630 మందిని ఈ పథకం కింద ఎంపిక చేయనున్నారు.ఈ ప్రక్రియ పూర్తియ్యే క్రమంలో శాసన సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది.దీంతో ఇప్పట్లో ఈ పథకం లబ్దిదారులకు అందే అవకాశం లేకుండా పోయింది.

● ఎన్నికల షెడ్యూల్ తో ఆగింది: తహశీల్దార్ శ్రీనివాస్

ప్రస్తుతం శాసన సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలై నియమావళి అమల్లోకి వచ్చినందున గహలక్ష్మీ పథకం ఆగింది.దీనికి సంబంధించి ఈ పాటికె వివిధ దశల్లో ప్రక్రియ పూర్తియింది.తదుపరి ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారమే నడుచుకుంటాం.

మహదేవ్‌పూర్ తాలూకా యూనిట్ సర్వసభ్య సమావేశం

● యూనిట్ ఎన్నికలో పాల్గొన్న

● టీఎన్జీఓ యూనియన్ అధ్యక్షులు బూరుగు రవి కుమార్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల తాలూకా యూనిట్ సర్వసభ్య సమావేశం మహ దేవ్‌పూర్ ఇరిగేషన్ గెస్ట్ హౌజ్ లో గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జయశంకర్ జిల్లా టీఎన్జీఓ యూనియన్ అధ్యక్షులు బూరుగు రవి కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో ఉద్యోగులను ఉద్దేశించి రవి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు డీఏ, హెచ్ఆర్ఏ, ఐఆర్, పీఆర్ సి అమలుపై ఉద్యోగులు నిరుత్సాహంతో ఉన్నారన్నారు. భవిష్యత్ లో ఉద్యోగుల న్యాయమైన హక్కులైన పే స్కేల్ సీపీఎస్ రద్దు డీ ఏ ల సాధన కొరకు కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్ అన్న ,మారం జగదీశ్వర్ అన్నల సహకారంతో కషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యల పట్ల, యూనియన్ నిరంతర పోరాటం చేస్తోందని బూరుగు రవి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దశరథ రామారావు, ఉపాధ్యక్షులు అన్వరుల్లా పాల్గొని యూనిట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాదేవపూర్ మండల యూనిట్ అధ్యక్షులుగా సర్దార్ హర్మిందర్ సింగ్, కార్యదర్శిగా అరుణ్ కుమార్, కోశాధికారి గా ఎన్ రాఘు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, పథ్వీరాజ్, సహాయ కార్యదర్శి గా సారయ్య, ధర్మేంద్ర, గోవర్ధన్‌లు తదితులున్నారు.

వారాంతపు సమీక్ష సమావేశం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమీక్ష సమావేశంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో సుమారు 30 మంది కూలీలతో ప్రతిరోజు పనులు చేపట్టాలని పనిలో పాల్గొన్న కూలీల హాజరును తప్పనిసరిగా మొబైల్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. అంతేకాకుండా ప్రస్తుతం ఎండల తీవ్రత ఉన్నందున గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు కూడా ప్రతివారం నీరును పట్టించాలని సూచించారు. రాబోయే సంవత్సరం హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటుటకు ముందస్తుగా నర్సరీలను ఏర్పాటు చేయుటకు సంబంధిత గ్రామ పంచాయతీల నుండి తీర్మానం అందజేయాలని సూచించారు. ఇట్టి సమీక్ష సమా వేశంలో ఉపాధి హామీ ఏపీఓ రమేష్ టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అంతకుముందు మహాదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుకి ప్రక్కల నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను పరిశీలించి పడిపోయిన ట్రీ గార్డులను వాచర్ల సహాయముతో మొక్కలకు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కి ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట ఏపిఓ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక తదితరులు ఉన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని మీడియా తూచా తప్పకుండా పాటించాలి

● కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

● ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం

● 24 గంటల 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-ములుగు



భారత ఎన్నికల కమిషన్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున ఎన్నికల ప్రవర్తన నియమాలను ప్రింట్ , ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, రిటర్నింగ్ అధికారి అంకిత్ లతో కలిసి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ప్రెస్ మీట్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ నవంబర్ 3న వస్తుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 13 వరకు నామినేషన్ల స్క్యూటీని నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలో 2వ ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం , అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరిచూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు అక్టోబర్ 31 వరకు ఓటరు గా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని అన్నారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 303 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. వాట్సాప్ గ్రూప్ లలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా అడ్మిన్లు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అసత్యాలు ప్రసారం చేసినట్లయితే అడ్మిన్ లపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకొనిబడునని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ అక్రమ నగదు లిక్కర్ సరఫరా జరక్కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని, ఒక మతాన్ని గాని ఒక ప్రాంతాన్ని గాని ఒక వ్యక్తిని గాని కించపరిచే వ్యాఖ్యలు చేయవద్దని, ఇలాంటి ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈసమావేశంలో ఎంసిఎంసి కమిటీ మెంబర్ఎస్ శ్రీధర్, డిపిఆర్ఓ యండి రఫిక్, పాత్రికేయులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిష్పాక్షపాతకంగా ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా పోలీస్ అధికారులు పనిచేయాలి



● ఎన్నికలకు ములుగు పోలీస్‌శాఖ

సంసిద్ధం: ఎస్పీ గౌష్‌ఆలం

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో స్వేచ్ఛ, నిష్పాక్షపాతకంగా ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా పోలీస్ అధికారులు పనిచేయాలనీ, ఎన్నికలకు ములుగు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. గురువారం జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో ఎన్నికల నిర్వహణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఎన్నికల బందోబస్తుకు పోలీస్‌శాఖ సంసిద్ధమైందని, జిల్లాలోని సిబ్బందికితోడు స్పెషల్ ఫోర్స్‌తో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ఎన్నికల వేళ డబ్బు, మద్యం, గంజాయి, ఇతర డ్రగ్స్ వంటివి తరలించే ముఠాలపై పోలీసులు నిఘా పెట్టామని, ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఇప్పటికే అన్ని మండలాల సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేశామన్నారు. రానున్న తెలంగాణ శాసన సభ ఎలక్షన్స్ నేపథ్యంలో సిబ్బందికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం నడుచుకునేలా పలు అంశాలను జిల్లా అధికారులకు మార్గదర్శకాలను ఎస్పి సూచించారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మార్గదర్శకాలు, దాని అమలు తీరు,అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టులలో కఠినమైన తనిఖీలను నిర్వహించడం, ఎన్నికల నేరాల చట్టంలోని సెక్షన్‌లకు సంబంధించి స్పష్టత, వీఐపీ భద్రతా అంశాలు అవాలంభించవలసిన పద్ధతులను సూచించారు.ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఏట్టిపరిస్థులలో రాజకీయనాయకులకు సెల్యూట్ వంటివి చేయరాదాని ఈసిఐ విధి విధానాలను మాత్రమే పాటించాలని సూచించారు.ములుగు జిల్లా మావోయిస్ట్ ప్రాబల్యం ఉన్నందున ఎన్నికల దష్ట్యా ఎల్లబ్యూఇ ముప్పును ఎదుర్కోవడం వంటి అంశాలపై నిరంతరం నిఘా ఉంచాలని, జిల్లా ఇంటలిజెన్స్ టీం తో పాటు రాష్ట్ర ఇంటలిజెన్స్ కూడా క్రియాశీలకంగా పనిచేస్తుందని తెలిపారు.అక్రమ మద్యం డెన్లపై దాడులు నిర్వహించాలని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్పి సూచించారు.ఈ కార్యక్రమం లో ఏఎస్పి ఏటూరు నాగారం సిరిశెట్టి సంకీర్త్, డిఎస్పి డిసిఆర్బి సుభాష్ బాబు, ఎస్డిపిఓ ములుగు రవీందర్, సిఐ స్పెషల్ బ్రాంచ్ కిరణ్, సిఐ సిసిఎస్ దయాకర్,సిఐ ములుగు రంజిత్ కుమార్, సిఐ పస్రా శంకర్, సిఐ ఏటూరునాగారం రాజు, సిఐ వెంకటాపురం కుమార్, ఎస్ఐ ములుగు, వెంకటాపూర్, పస్రా, ఏటూరునాగారం, మంగపేట, వెంకటేశ్వర్లు, చల్ల రాజు, షైక్ మస్తాన్, కష్ణ ప్రసాద్, రవి కుమార్, ఎస్ఐ తాజుద్దీన్ పాల్గొన్నారు.

ఉద్యోగులు తస్మాత్ జాగ్రత్త..? ప్రచారానికి పోతే వేటే

● ప్రత్యేక నిఘా ఉంచిన ఎన్నికల అధికారులు

నవతెలంగాణ-మల్హర్ రావు

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది.ఎన్నికల నిబంధనల అమలులో ఉన్నతాధికారులు పక్కాగా వ్యవహరిస్తున్నారు.ఉద్యోగులు ప్రచారంలో పాల్గొన్న,మద్దతు తెలిపిన సస్పెన్షన్ వేటు పడనుంది.కేవలం తమ విదులకే పరిమితం కావాలి తప్ప ఏ రాజకీయ పక్షానికి కొమ్ము కాయొద్దని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.నిరంతరం నిఘాతోపాటు వాట్సాప్,పేస్ బుక్,ట్విట్టర్, ఇన్ స్ట్రాగ్రామ్ పోస్టులపైన ఓ కన్ను వేశారు.

● సభలు, సమావేశాలు వద్దు

ప్రభుత్వ ఉద్యోగులు తమను ఎవరు గమనించడం లేదనుకొని ఎవరి సభలో లేదా సమావేశాల్లో పాల్గొంటే వేటు పడినట్లే.దానికి సంబంధించిన వీడియో లేదా ఫొటోలు ఎన్నికల అధికారులకు అందించినా, సామాజిక మార్గమధ్యమల్లో పోస్ట్ చేసినా జరగాల్సిన నష్టం జరుగుతుంది.నిరంతరం నిఘా ఉంటున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసే సభలు,సమావేశాల్లో హాజరు కాకపోవడమే ఉత్తమం.గతంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే అంగన్ వాడిలు,ఐకెపి సిబ్బందిపై వేటు వేశారు. అప్పట్లో అంగన్ వాడి,ఐకెపి సిబ్బంది ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొనేవారు.ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు.వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోస్టులు చేసి మద్దతు కోరినా దయచేసి తమను ఎన్నికల్లోకి లాగొద్దని కోరుతున్నారు.

● సెల్‌ఫోన్ కష్టాలు

స్మార్ట్ ఫోన్లలో అధునాతన పిచర్లు అందుబాటులో ఉన్నాయి.ఈ క్రమంలో ఉద్యోగులు పేస్ బుక్,వాట్సాప్ గపుల్లో రాజకీయ పార్టీలకు అనుకూలంగా లేదా ప్రతికూలంగా పోస్టులు చేస్తే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోనుంది.తొలుత విధుల నుంచి తొలగించాకే మరో ఆలోచన ఉంటుంది.

● ఉద్యోగులు ఎటువైపు..?

ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగులు ఏ పార్టీవైపు ఉన్నారన్న చర్చ జరుగుతోంది.కొన్ని సంఘాలు ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటే మరికొన్ని ప్రతికూలమంటున్నాయి.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా ఆశించిన ప్రయోజనాలను కల్పించలేకపోయిందన్న ఆరోపణలున్న నేపథ్యంలో వారి తీర్పు ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది. సిపిఎస్ విధానంపై ఉద్యోగులు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే.

పాత విధానాన్ని ఎవరు అమలు పరిస్తే వారికి తమ మద్దతు ఉంటుందని అంతర్గతంగా నిర్ణయించినట్లు సమాచారం.

రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ కోరారు గురువారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య,వైజ్ఞానిక, సైదాంతిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను కోరారు.హనుమకొండ జిల్లాలో ఈనెల 17,18,19 తేదీలలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద,మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరం చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయడంలో విఫలం చెందిందని, స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుని చదువుకు దూరం చేస్తున్నాయని, సంక్షేమ హాస్టల్లని గాలికి వదిలేసారని,కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరణం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రమేష్, పవన్, సాయి, చందు,అముతాపురం వైష్ణవి, చల్లూరి రక్షిత తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయనిదే పనులు మొదలు పెట్టనివ్వం : బిల్ట్ కార్మికులు

నవతెలంగాణ-మంగపేట

గ్రాడ్యుటీ, పీఎఫ్ మరియు జీతాల బకాయిలు చెల్లించి కార్మికులకు న్యాయం చేసిన తరువాతే బిల్ట్ కర్మాగారంలో పనులు ప్రారంభించాలని లేని యెడల పనులను అడ్డుకుంటామని ఎపి ఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కె.వెంకటాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్మికులు కార్మిక నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడారు. బిల్ట్ కర్మాగారాన్ని పిన్ క్వెస్ట్ సంస్థ నుండి ఐటీసీ కంపనీ తీసుకున్నారని త్వరలో బిల్ట్ ను స్వాధీనం చేసుకుని పనులు ప్రారంభించనున్నట్లు వార్తలు వినవస్తున్నాయని అన్నారు. కర్మాగారం తెరవడం సంతోషాన్ని ఇచ్చే విషయమే అయిన తమకు ఇవ్వవలసిన పాత బకాయిలను ఇవ్వకపోతే పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. పిన్ క్వెస్ట్ , ఐటీసీ సంస్థలు మా కార్మికుల సమస్యలను అర్థం చేసుకుని కర్మాగారం పునఃప్రారంభం అయిన సందర్భంలో అర్హతలను బట్టి కార్మికుల పిల్లలకు మరియు రిటైర్డ్ కానీ ఉద్యోగులకు కర్మాగారంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జి.విజయరావు, ఎస్. రాజయ్య, కె.కారు, పాషా, మార్కండేయ, రాములు, జి.వి. కష్ణ, సిహెచ్. రమేష్, ఎడ్లన్న, ఎం. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

2018 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన కేసీఆర్

నవతెలంగాణ-ములుగు



2018 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగలో తొక్కారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఎద్దేవా వేశారు. ములుగు మండల రామచంద్రాపురం గ్రామంలోని గ్రామ అధ్యక్షులు మూల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ గత ఎన్నికల్లో గద్దె నెక్కడానికి ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేస్తా అని చెప్పి ఇంతవరకు మాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడని, మోసపూరిత వాగ్దానాలు చేసి రైతులను మోసం చేసిన కెసిఆర్‌కు రాబోవు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కోశాధికారి కరివేద రాజిరెడ్డి, మత్స్యశాఖ మండల అధ్యక్షులు సాధం సాంబయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ హాట్కర్ స్వామి, కిసాన్ కాంగ్రెస్ మండల నాయకులు గూడూరు యాకుబ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల రమేష్, మాజీ సర్పంచ్ దొంతి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు బేతి రాజిరెడ్డి, గూడూరు వీరారెడ్డి, లెక్కల అమరేందర్ రెడ్డి, రాయికంటి కుమారస్వామి, కోమాండ్ల వీరారెడ్డి, తుమ్మ జయరెడ్డి, సాధం జైపాల్, పందికుంట సర్పంచ్ సాంబయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బక్కన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

నవతెలంగాణ -మహాముత్తారం

రుణమాఫీ అయినా వారు, కానీ వారు నేరుగా బ్యాంకుకు వచ్చి రైతులు రెన్యువల్ చేసుకోవాలని మహాముత్తారం తెలంగా గ్రామీణ బ్యాంకు మేనేజర్

తిప్పని సంతోష్ అన్నారు గురువారం మహాముత్తారం బ్యాంకు ఎదుట ఆర్థిక-అక్షరాస్యతపై అవగాహనా సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా మేనేజర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క బ్యాంకు ఖాతాదారులు అకౌంట్ ఓపెన్ చేసి పీఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై ఏపీ వై ఇన్సెరెన్స్ చేసుకోవాలని తెలిపారు, గ్రామీణ బ్యా కు రుణ మాఫీ వచ్చినవారు, రాని ప్రతి ఒక్క రైతు వడ్డీ బ్యాంకు కు వచ్చి సకాలంలో రిన్వాల్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం మహాముత్తారం మేనేజర్ సంతోష్ కుమార్, ఫిల్డ్ ఆఫీసర్ రోహన్, అసిస్టెంట్ మేనేజర్ సాయి, బ్యాంకు సిబ్బంది రాజు,బ్యాంకు మిత్ర తిరుపతి, కళ్యాణి నాయకులు పక్కల రాజబాబు, నరేష్ మహిళలు గ్రామ ప్రజలు కళా బందం వారి ప్రదర్శన తో రైతులను ఆకట్టుకున్నారు.పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందిన వారికి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అటెస్టేషన్ ఫారం స్వీకరణ

కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు ఎస్పీ శుభాకాంక్షలు

నవతెలంగాణ-ములుగు

పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందిన వారికి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అటెస్టేషన్ ఫారం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ అన్ని సేవలలో కెల్లా పారిశుద్ధ్య వైద్య, పోలీసు సేవలు ఉన్నతమైనవని తెలిపారు. సివిల్ ఏఆర్ విభాగంలో 68 మంది అటెస్టేషన్ స్వీకరణ ఈ నెల 18, 19 20 తేదీల్లో వైద్య పరీక్షలకు హాజరు కనున్నారని, ఉత్తీర్ణులైన వారికీ తదుపరిగా యాంటిసిడేన్స్ పరిశీలించి అనంతరం చీఫ్ ఆఫీస్ ఉత్తర్వుల ప్రకారం ట్రైనింగ్ జాబితాను విడుదల చేస్తారన్నారు. జాబితాలో గల వ్యక్తులు ట్రైనింగ్ పంపబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సూపరింటెండెంట్ టీం, హెడ్ క్వార్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-ములుగు



ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం రాజకీయ పార్టీ నాయకులతో కలిసి తనిఖీ చేశారు.త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ లో గల ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. ముందుగా గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈవిఎం, వివి ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు.కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ డి ఎస్ వెంకన్న, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సకినాల శశికాంత్, బిజెపి పార్టీ సిహెచ్ భాస్కర్ రెడ్డి, శ్రీమంతుల రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ యండి చాంద్ పాషా,గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బొమ్మ కంటి రమేష్, మర్రి రాజు, సిపిఎం పార్టీ కొర్ర రాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ సంధ్య రాణీ, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కరోకే మ్యూజిక్‌లో ఇండియా ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న వ్యవసాయ అధికారి గౌస్ హైదర్

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా వ్యవసాయ అధికారి కెప గౌస్ హైదర్ 1992 నుండి కరోకే గానాన్ని పాపులరైజ్ చేస్తూ, ప్రోత్సహిస్తూ 31 ఏళ్ల పూర్తి చేసుకుని, 30 మంది అంధ విద్యార్థులకు కరోకే సంగీతంలో శిక్షణ ఇచ్చినందుకు గాను కరోకే మ్యూజిక్‌లో ఇండియా ఎక్సలెన్స్ అవార్డును క్రికెట్ లెజెండ్ సునీల్ గవాస్కర్ చేతుల మీదుగా గురువారం రాడిసన్ బ్లూ హెూటల్, న్యూఢిల్లీ అందుకుంటున్నారు. అవార్డు అందుకున్న గౌస్ హైదర్ ను పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ లేక ఆసుపత్రి పాలవుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలోని ఎస్ఎంహెచ్ హాస్టల్ లేక పేద, మధ్యతరగతి విద్యార్థులు రూమ్ లో ఉండి అర్ధాకళితో ఉంటు అనారోగ్యలకు గురై ఆసుపత్రిలో చేరుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి టిఎల్ రవి తెలిపారు. గురువారం రవి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని హాస్టల్ లేక మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు వెంకటాపురం ,వాజేడు, ఏటూరునాగారం, కన్నాయిగూడెం ,తాడ్వాయి మండలం జిల్లా కేంద్రంలో చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు రూమ్ లో ఉండి చదువుకోవాలంటే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ, సమయానికి తిని తినక హాస్పటల్ పాలు అవుతున్నారన్నారు. అర్ధఆకలితో బతుకుతున్న విద్యార్థులకు వెంటనే హాస్టల్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవితేజ, బాలు ,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యం: ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్ రావు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే గ్యారెంటీ కార్డులో ప్రకటించిన 6 హామీలతో పాటు డిక్లరేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ మ్యానుపెస్టో కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.మంథని నియోజకవర్గంలోని ముత్తారంలో ఎమ్మెల్యే పర్యటించారు తెలంగాణ ప్రజలకు స్వచ్చమైన పాలన అందించేది కాంగ్రెస్ పార్టీనేన్నారు.గ్యారెంటీ కార్డులతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు.ఎల్లంపల్లి నుంచి గుండారం రిజర్వాయర్కు పైపులైన్ వేసి,ఇటూ గుండారం ఆయకట్టుకు అటూ ముత్తారం మండలానికి 2 టీఎంసీ నీరు అందించాడం జరిగిందన్నారు.ప్రతి ఒక్క కార్యకర్త సైనికుళ్ల పని చేయాలన్నారు.కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాటలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.కేసీఆర్ పాలనపై ప్రజలు విసిగి పోయారన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కేసీఆర్ పాలనను బ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కు బొంద పెట్టే



సమయం ఆసన్నమైందన్నారు.50 రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని భరోసా కల్పించారన్నారు.మంథని ప్రాంతంలో హత్యలు లేని ప్రశాంత వాతావరణం తీసుకురావడమే తన ఆశయమన్నారు.

సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి: కలెక్టర్



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్ని కల అధికారి ఇలా త్రిపాఠి కోరారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి అంకిత్ తో కలిసి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవ ర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లం ఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, రిటర్నింగ్ అధికారి కార్యా లయంలో ఫిర్యాదు చేయవచ్చని, సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించేందుకు జిల్లాలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి-విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున ప్రస్తుతం ఉన్న పనులు, పథకాలు మాత్రమే కొనసాగుతాయని కొత్త పనులు, పథకాలు ప్రారంభించడం జరగ దని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. రాజకీయ పార్టీలకు నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధా యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని , రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని ఎన్నికల అధికారి తెలిపారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123, ఐపిసి సెక్షన్ 171 ప్రకారం అభ్యర్థులపై 6 సంవత్సరాలు నిషేధం ఉంటుందని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. అక్టోబర్ 31 వరకు నూతన ఓటరు నమోదు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఓటరు జాబితాలో పేర్లు లేకుండా ఎవరైనా అర్హులైన ఓటర్లు ఉంటే వెంటనే దరఖాస్తు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. రాజకీయ పార్టీలు సమావేశాలు, ర్యాలీల నిర్వహణ కోసం ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఒకే ప్రాంతంలో ఒకే సమయంలో ఎక్కువమంది సమావేశాలు నిర్వహణకు పోటీ పడితే ముందు దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం కల్పిస్తామని అన్నారు. సామాజిక మాధ్యమాలలో విద్వేషాలను పెంచే విధంగా పోస్టులు పెట్టడం,ఇతరులను దూషించడం, బెదిరింపులకు గురి చేయడం వంటివి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, వివిధ రాజకీయ నాయకుల ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ సకినాల శశికాంత్, బిజెపి పార్టీ సి హెచ్ భాస్కర్ రెడ్డి, శ్రీమంతుల రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ యం డి.చాంద్ పాషా,గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బొమ్మ కంటి రమేష్, మర్రి రాజు, సిపిఎం పార్టీ కొర్ర రాజు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ సంధ్య రాణీ, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా దళిత అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై జిల్లా లోని, ఏటూర్ నాగారం, ములుగు, సబ్ డివిజన్‌ల వారీగా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆమె తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దష్టిని కేంద్రీకరించాలని సూచించారు. విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు, తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దష్టికి వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చూడాలని తాసిల్దార్లను ఆదేశించారు. జిల్లా ఎస్పి గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ఎస్సి, ఎస్టి లపై అత్యాచార కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యల తీసుకుంటున్నామని తెలియచేసారు. ఎస్సి, ఎస్టీ ల పై అట్రసిటీ కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆధారాలు బలంగా ఉన్న కేసుల్లో శిక్షలు పడుతున్నాయని ఈ కేసుల విషయంలో అవసరమైతే కేసులను తిరిగి తెరిచేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళలపై వేధింపుల నివారణకు ప్రతి శాఖలోను ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని . పోలీస్ శాఖ తరపున షీ టీమ్ క్రియాశీలకంగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే ఎస్ సి, ఎస్టి కేసుల విషయంలో ఏ విధమైన వివక్షత లేకుండా కేసులను నమోదు చేసి నింతుల పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తమ అధికారులకు సైతం ఆదేశించానని చెప్పారు. ఈ కేసుల సత్వర పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నామని, జిల్లాలో ఎస్సి, ఎస్టి కేసులపై ప్రత్యేక దష్టిని పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డి వెంకన్న, ములుగు ఆర్డీవో సత్యపాల్,డివిహెచ్ఓ విజయభాస్కర్, ఏటూర్ నాగారం ఎఎస్పి,సిరిశెట్టి సంకీర్త్ ములుగు డిఎస్పి రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిఎం అండ్ హెచ్ ఓ,అల్లెం అప్పయ్య డీఈవో పాణిని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ చుంచు రవి, నక్క బిక్షపతి, రాస మల్ల సుకుమార్, మహేష్ నాయక్, వివిధ మండల తహసిల్దారులు ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వ పండుగ బతుకమ్మ సెలవులను నేటినుండి ప్రకటించడంతో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ నందు విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి కోలాటాలతో, చప్పట్లతో, ఉయ్యాల పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయినిలు విద్యార్థులతో మమేకమై బతుకమ్మ చరిత్రను, ప్రకతి సౌందర్యాన్ని కీర్తిస్తూ ఉత్సాహం కేరింతలతో, కోలాహలం చేశారు. ఈకార్యక్రమంలో గ్యాదంగి సతీష్ పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి , గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాబెల్ మోడల్ పాఠశాలలో..

మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నేటి నుండి ప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి బతకమ్మ వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ. కరస్పాండెంట్ పబ్బ శివశంకర్. డైరెక్టర్లు యాదగిరి. జగన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో

తెలంగాణ సాంస్కతి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలను గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో గురువారం ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు పాటలు పాడుతు కోలాటం ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. తెలంగాణ సంస్కతి సంప్రదాయాలను చాటారు. ఈ బతుకమ్మ ఉత్సవాల్లో ఎం శ్రీదేవి పరికి కోమల ఉపాధ్యాయులతో పాటు భాస్కర్ చంద్రమౌళి నరసింహమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ హైస్కూల్ లో..

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఆట పాటలతో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ స్రవంతి, డైరెక్టర్ రవి పాల్గొన్నారు.

డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆదేశాల మేరకు రూ. 2 కోట్ల విలువ చేసే గంజాయి ధ్వంసం: ఎస్పీ

నవతెలంగాణ-ములుగు



. డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆదేశాల ప్రకారం ములుగు, పస్రా, ఏటూర్ నాగారం, మంగపేట వెంకటాపురం పరిధిలో సీజ్ చేసినటువంటి 2 కోట్ల విలువ చేసే 757 కిలోల 625 గ్రాముల గంజాయిని గురువారం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్ ల ఆధ్వర్యంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొందరు అక్రమార్జన లో భాగంగా గంజాయిని విక్రాయిస్తూ పట్టణ, గ్రామాలలోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ గంజాయి మత్తులోకి దించుతున్నందున వారిని అరికట్టడం కోసం జిల్లాలోని పోలీస్ అధికారులచే ఒక రహస్య బందాన్ని ఏర్పాటు చేసినట్టుగా పేర్కొన్నారు. ఎవరైనా గంజాయి గానీ ఇతర మత్తు పదార్థాలు గానీ విక్రయిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. తమ పరిసరాలలో గంజాయిని విక్రయిస్తున్నట్లు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించి వారి పిల్లల బంగారు భవిష్యత్తు కాపాడుకోవాల్సిందిగా ఎస్పి కోరారు. ఈకార్యక్రమంలో డ్రగ్ డీస్ పోసల్ కమిటీ సభ్యులు(4సభ్యులు)ఎస్పి గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, సిసిఎస్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ దయాకర్, రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ సతీష్, ఆర్ఐ వెంకటనారాయణ ఎస్ఐ కమలాకర్ పాల్గొన్నారు.

గర్భిణి స్త్రీలకు పోషకహార కిట్ల పంపిణీ

నవతెలంగాణ-వెంకటాపురం

కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆలుబాక ఆరోగ్య ఉప సబ్ సెంటర్ పరిధిలో గల 5 పంచాయతీ 60 మంది గర్భిణి స్త్రీలకు గురువారం పోషకహార కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సూపర్‌వైజర్ రామ లక్ష్మి మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు పోషక విలువలు ఉన్న ఆకుకూరలు మునగాకు లాంటి ఆహారం తీసుకోవాలని సూచి ంచారు. ఆశా వర్కర్లు మీ గ్రామానికి వచ్చినపుడు మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా తెలియ చేయాలని అన్నారు.. ఈకార్యక్రమంలోఆలుబాక సర్పంచ్ ఆదిలక్ష్మి ,బోధాపురం సర్పంచ్ రాధ , మనోహర్, సరిత , ధనలక్ష్మి వరలక్ష్మి వెంకట రమణ, ఆశా వర్కర్లు ,కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు , వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ , ప్రశాంత్, నరేష్ ,ఇందిర, పద్మ ఉషా, రమాదేవి,స్వరూప, భాస్కర్,ప్రసాద్, సుజల పాల్గొన్నారు.

కేటికే ఓసీ-2 షావెల్ లో అగ్నిప్రమాదం

నవతెలంగాణ -కోల్ బెల్ట్:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటికే ఓసి-2 గనిలో బుధవారం రాత్రి షిప్టులో గురువారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో షావెల్ దగ్ధమైంది. షావెల్ నడుపుతున్న కార్మికుడు తోటపల్లి వైకుంఠం అప్రమత్తమై తనకు అంటుకున్న మంటలతో బయటకు దూకడంతో తీవ్ర గాయాల పాలై, ప్రాణాలను కాపాడుకున్నాడు. షావెల్లో మంటలు చెలరేగడానికి, ప్రమాదం జరగడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గత ఆరు నెలలుగా షావెల్ హీట్ ఎక్కుతున్నదని, మంటలు వచ్చే ప్రమాదం ఉందని షావెల్ నడిపే కార్మికులు పదే పదే చెప్పినప్పటికీ యాజమాన్యం పెడచెవిన పెట్టి, కార్మికుల మీద పని ఒత్తిడి పెంచి పని చేపిస్తున్నాయని , ఓసి లో ఉద్యోగుల సంఖ్య తగ్గించి కాలం చెల్లిన , పాత వాహనాలతో నే పని చేపిస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం -ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు రాయిశెట్టి సమ్మయ్య ధ్వజమెత్తారు. అధికారులు ఉత్పత్తి మీద పెట్టిన దష్టి కార్మికుల ప్రాణాలపై, రక్షణ చర్యలపై ఏ మాత్రం పెట్టడం లేదని, ఏడాదికోసారి రక్షణ వారోత్సవాల పేరుతో హడావుడి చేయడమే తప్ప పట్టించుకున్న పాపాన పోవడం లేదని సమ్మయ్య ఆరోపించారు. యాజమాన్యం ఇప్పటికైనా మొండి వైఖరి విడనాడి కట్టుదిట్టంగా రక్షణ చర్యలు అమలు చేస్తూ, కార్మికుల ప్రాణాలకు విలువ ఇస్తూ, ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, పూర్తి కండిషన్ లో ఉన్న యంత్రాలనే పని స్థలాలలో ఏర్పాటు చేయాలని, ప్రమాదానికి గురైన వైకుంఠానికి మెరుగైన చికిత్స అందించాలని సమ్మయ్య డిమాండ్ చేశారు.

డెంగ్యూతో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కొలిమి శాంత (70) అనే వృద్ధురాలు గురువారం ఉదయం డెంగ్యూ జ్వరంతో మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు ఒడిస్సా కాలనీకి చెందిన శాంత గత కొంతకాలంగా డెంగ్యూ జ్వరంతో భాధ్య బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఏటూరునాగారం తరలించారు పరిస్థితి విషమించడంతో వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందింస్తున్న క్రమంలో మరణించినట్లు వెల్లడించారు.

మంత్రాల నెపంతో మహిళను గాయపరిచిన వ్యక్తికి ఐదు సంవత్సరాల జైలుశిక్ష

నవతెలంగాణ-గోవిందరావుపేట

మంత్రాలు చేస్తున్నారని నెపంతో మహిళను గొంతు కోసి చంపేందుకు ప్రయత్నించిన వ్యక్తికి గురువారం ఐదు సంవత్సరముల జైలు శిక్ష విధించిన సంఘటన మండలంలో నెలకొంది. స్థానిక పస్రాపోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ కథనం ప్రకారం పసర పోలీసు స్టేషన్ పరిధి లోని 2019 లో నమోదు కాబడిన ఈ కేసు లో ముద్దాయికి ములుగు జిల్లా అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ పి.మాధవి 5 సం సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. తేదీ 26.6.2019 నాడు నిందితుడు భానోత్ మోగిలి మచపూర్ అను అతను మంత్రాలు చేస్తూ తన చెల్లెలి సమస్యలకు కారణం అవుతుందనే నెపం తో బాధితురాలు వదనాల సరోజన మచపూర్ ను కత్తితో గొంతు కోయగా ఆమె మొత్తుకోవటం తో మొగిలి పారిపోవటం జరిగింది. బాధితురాలి తల్లి వదనాల సులోచన ఫిర్యాదు మేరకు అప్పటి పస్రాఎస్సై పి.మహేందర్ కుమార్ కేసు నమోదు చేయగా, ఇన్ని రోజులు కోర్ట్ విచారణ నడిచిన అనంతరం గురువారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్. సత్యనారాయణ వాదనలు విన్న అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పీ. మాధవి ముద్దాయికి 5 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. ములుగు జిల్లా గౌరవ కోర్ట్ లనందు ప్రత్యేక కోర్ట్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి ఎప్పటికపుడు ఈ సెంటర్ ద్వారా విచారణ లో ఉన్న కేసులను పర్యవేక్షిస్తూ నిందితులకు శిక్ష పడేలా చేస్తున్న ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం కి ఎస్సై మస్తాన్ కతజ్ఞతలు తెలియచేపారు. అదేవిధంగా ముద్దాయికి శిక్ష పడేందుకు కషి చేసిన పస్రా సి ఐ శంకర్ కి ఎస్సై షేక్ మస్తాన్ కి కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ బి. గిరివాసు కి జిల్లా ఎస్పీగౌస్ అలం అభినందనలు తెలియచేసారు.

బాధిత కుటుంబాలకు సీఎన్ఆర్ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వళ్ళేంకుంట,కుంభంపల్లి,కొయ్యూర్ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన,అనారోగ్యంతో బాధపడుతున్న పలు బాధిత కుటుంబాల, కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి గురువారం పరామర్శించి,అధైర్య పడవద్దని,అండగా ఉంటామన్నారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.

నవతెలంగాణ-మల్హర్ రావు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అన్నారు.మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని వల్లెంకుంట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పావిరాల శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గడ్డం ప్రేమ్ కుమార్,నాయకులు కవ్వాల సంపత్,గనవేన రాజ్ కుమార్,గడ్డం సమ్మయ్య పాల్గొన్నారు.

కొత్తవారికి ఆశ్రయం ఇవ్వొద్దు: ఎస్సై ఆర్.అశోక్ కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం



నూతన వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు అని ఎస్సై ఆర్ .అశోక్ కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఆలుబాక, కొండాపురం పంచాయితీ లోని బస్తర్ గుంపు గిరిజనులతో ముచ్చటించారు. అసంఘిక శక్తులకు దూరంగా ఉండాలని సూచించారు.చట్టపరమైన సమస్యలు వస్తే కుల పంచాయతీ లు పెట్టకుండా నేరుగా పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేరుకోవాలని సూచించారు.గుడుంబా తయారీ,విక్రయాలు జరిపితే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు.పిల్లలను ఉన్నత చదువులు కు వెళ్లేలా ప్రోత్స హించాలన్నారు.

చేసిన అభివృద్ధే మా బలం బలగం: అజ్మీర ప్రహ్లాద్

నవతెలంగాణ-గోవిందరావుపేట

గత 35 సంవత్సరాలుగా మండలంతో ఉన్న అనుబంధం మరియు చేసిన అభివృద్ధే మా బలము బలగం అని బిజెపి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్ అన్నారు. గురువారం మండలంలోని పసర నాగారం పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు బిజెపి పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ప్రహ్లద్ మాట్లాడారు. ధరావత్ పున్నం అన్నపూర్ణ సమక్షంలో ఇంతమంది కార్యకర్తలు పార్టీలోకి చేరడం హర్షించదగ్గ విషయమని అన్నారు.ముందు ముందు వలసల పర్వం ఇంకా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ములుగు అసెంబ్లీ కన్వీనర్ బలరాం, మహబూబాబాద్ పార్లమెంటు కో కన్వీనర్ తక్కేల్ల పెళ్లి. దేవేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ,కార్యదర్శి సాంబశివారెడ్డి ,రుద్రారపు సురేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, మండల ప్రధాన కార్యదర్శిలు మెరుగు సత్యనారాయణ, ఏదునూరి రమేష్ ,కొత్త సుధాకర్ రెడ్డి ,అంత్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి ,రమాదేవి ,సంసోద్ రాజన్న నాయక్, వంకడూత్ వినోద్, పొన్నం, వెంకన్న, భూత అధ్యక్షులు పూజారి శ్రీనివాస్, అశోక్, నూతన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగును నింపడమే బతుకమ్మ: కళ్లెం. వెంకటరెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అమనగల్ నందు బతుకమ్మ పండుగ ఉత్సవాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్ రెడ్డి గుగులోత్ సత్య శంకర్ల ఆధ్వర్యంలో జరిగినవి. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా కులాలకు మతాలకు అనుగుణంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేశబోయిన. వెంకన్న, సిద్దోజు. కవిత, పి. జనార్దన్, వి. శశిధర్, బలాస్టి. రమేష్, భూక్య బాలాజీ, కారు పోతుల. యుగంధర్, ఏం. శ్రీనివాస్, ఏ. రామాచారి, ఎండి. ఉస్మాన్, జి. అరుణ, ఎస్.హైమా, ఎస్కె. షమీం పాల్గొన్నారు.

తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు
పట్టణంలోని సిద్దార్థ హై స్కూల్ లో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలను తీసుకువచ్చి తీరు తీరుగా పేర్చి ఉపాధ్యా యునిలు బతుకమ్మ పాటలతో కోలాటాలు వేస్తూ ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు, పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ లో మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల పట్ల విద్యార్థులకు చిన్నతనం నుండే అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి అన్నారు. క్రమశిక్షణతో విద్యా బుద్ధులు నేర్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే మంజుల, విజయలక్ష్మి, కవిత, కల్పన, కోమల, శారద,కష్ణవేణి, ఎల్లా గౌడ్, ప్రభాకర్, రాజు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాల లో బతకమ్మ ల సందడి



నవతెలంగాణ-గోవిందరావుపేట
మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం బతుకమ్మల ఆటను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల విద్యాధికారి గొంది దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో బతుకమ్మ ఆట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దసరా పండుగ సెలవులకు ముందు రోజు బతుకమ్మ ఆట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో బాలిక లతో ఉపాధ్యాయ బందం అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు ,ఆట పాట లతో పాఠశాల మార్మోగింది , ఈ కార్య క్రమంలో బాలికల పాఠశాల ఉపాధ్యాయ బందం మరియు సిపిఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ రఘురాం గ ,ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

ములుగు జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-ములుగు
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగులో గురువారం డిసిఇబి కార్యదర్శి ఎ విజయమ్మ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ ఇది మహిళలందరికీ ఎంతో ఇష్టమైన పండుగ అని, ప్రకతిని పూజిస్తూ కుటుంబం, సమాజం అందరూ బాగుండాలని ఆరాధించే పండుగ కావున దీనికి అత్యధిక ప్రాధాన్యం ఉంటుందని చాం అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సుజనా దేవి, ఉపాధ్యాయులు ప్రమీల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు రమాదేవి, లక్ష్మి రూనీస్, నీరజ, స్వాతి, కవిత, లత, శారద పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ-మహబూబాబాద్
మహబూబాబాద్ లోని కష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు పిల్లలు, టీచర్స్ బతుకమ్మ లతో సంబరాలు నిర్వహించడం జరిగింది బతుకమ్మ పండుగ సందర్భంగా తీరక పూలు తీసుకొచ్చి బతుకమ్మలు పేర్చి పాఠశాల ఒక దగ్గర పెట్టి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రీతీ రెడ్డి మరియు ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు

ముందస్తు బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-నర్సింహులపేట
మండలంలోని పలు పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ యొక్క గొప్పతనాన్ని, బతుకమ్మ పండుగ మనము ఎందుకు నిర్వహించుకుంటామో, దానికి సంబంధించిన వివరాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆనంద్ బాబు, ఉపాధ్యాయురాలు కష్ణ జ్యోతి, లక్ష్మీ ప్రసన్న, నాగరాణి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ -కురవి
మండలంలోని రాజోలు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబురాలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తీరొక్క పూలు తీసుకొచ్చి అందంగా బతుకమ్మ ను పేర్చి ఆట పాటలతో బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, బీక్కు చౌహన్ ,లింగమూర్తి, రవికుమార్, దార్ల సునీల్, వీరభద్రం ,రాజేశ్వరి, ప్రభాకర్, వీరన్న ,శ్రీదేవి, చలపతి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శిశుమందిర్ లో దసరా సంబరాలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్
మహదేవపూర్ శిశుమందిర్ .ఇంగ్లీష్ మీడియంలో లో గురువారం ముందస్తు దసరా వేడుకలను నిర్వహించారు. విద్యార్థినిలు పూలు తెంపుకొని వచ్చి, బతుకమ్మలు అందంగా పేర్చి బతుకమ్మ ఆడారు. దసరా ఉత్సవాలలో భాగంగా శమీపూజ, దశకంఠ రావణ సంహారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహనా చారి చెడుపై మంచి గెలిచిన రోజు దసరా అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-గార్ల: తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ పండుగ ముందస్తు వేడుకలను స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల, బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయురాలు లు, విద్యార్థులు ప్రకతిలో లభించే వివిధ రకాలైన పూలతో ప్రత్యేకంగా బతుకమ్మ లను పేర్చుకొని చప్పట్లతో బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.బతుకమ్మ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించి ప్రదర్శన గా వెళ్ళి స్థానిక చెరువులలో బతుకమ్మ లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి.కోటేశ్వరి, వి.పుష్ప కుమారి,ఉపాధ్యాయురాలు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-ములుగు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బరిగలపల్లి లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, మంద రాజు ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ గరిగ లత నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతినెల 100 శాతం హాజరైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతున్నదన్నారు. గత సెప్టెంబర్ నెలలో100శాతం హాజరైన విద్యార్థులకు, సంగ్రహణాత్మక మూల్యాంకనం పరీక్షలో (ఎస్ఏ వన్ పరీక్షలలో) ఫలితాలు ప్రకటించి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. సెప్టెంబర్ మాసంలో 100 శాతం హాజరైన విద్యార్థులైన మూడవ తరగతి- వర్షశ్రీ, నాలుగవ తరగతి- మహేష్, ఐదవ తరగతి- అక్షిత, మనశ్విని, శ్రావ్యశ్రీ, సుశాంత్, పాలెమ్ లకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతినెలా ఈ విధంగా 100 శాతం హాజరైన విద్యార్థులకు ప్రతి పరీక్షలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి చదువులో ప్రోత్సహించడం చాలా బాగుందన్నారు. చివరగా ముగింపు సందర్భంగా బతుకమ్మ ల తో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, గ్రామస్తులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-పెద్దవంగర
మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ అంటే ప్రకతిని ప్రేమించే పండుగ అని అన్నారు. ప్రకతిని రక్షించుకోవడం ద్వారా మన భవిష్యత్ తరాలు బాగుంటాయని తెలిపారు. విద్యార్థినులు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీ పాషా, అంజయ్య యాకయ్య విజయ్ కుమార్, శ్రీధర్, సువర్ణ, కరుణ, హైమ, గౌరీ శంకర్, షౌకత్ అలీ, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బతుకు పాఠాలు నేర్పేది బడి బతుకమ్మ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బతుకమ్మ అంటే బ్రతుకు నిచ్చే అమ్మ అని అర్థం అందులో భాగంగానే బతకడానికి జీవితంలో ఉపయోగపడే బతుకు పాఠాలు నేర్పేది అమ్మ ఒడిలాంటి బడి బతుకమ్మ అని కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయిపల్లి యాకయ్య అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా కొమ్మనపల్లి ఆవాస ప్రాంతంలో తల్లిదండ్రుల సహకారంతో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వయంగా తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్ సహకారంతో రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు పాఠశాల ఉపాధ్యాయులు కూడా కలిసి ఆడి పాడారు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఉత్సవాలలో పాఠశాల ఉపాధ్యాయులు చాట్ల దామోదర్, అంగన్వాడి టీచర్ సునీత, ఆయా జ్యోతి, సునీత, గమ్మి గ్రామ సర్పంచ్ రమేష్, గ్రామస్తులు వీరు హెూబి,బిచ్చ రమేష్ హుస్సేన్ నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలలో ఆడి పాడిన" హైస్కూల్" విద్యార్థులు



నవతెలంగాణ-ఇనుగుర్తి
మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ నందు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జే. రూపా రాణి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకతి ఆరాధించే పెద్ద పండుగని, తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతి, నాగరికత, సాంప్రదాయాలను ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని, ప్రపంచ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ అంటే మహిళలందరూ సంతోషంగా ప్రకతిలో మమేకమై జరుపుకునే అద్భుతమైన పండుగని అన్నారు. బతుకమ్మ పండుగ వచ్చిందంటే ఆడబిడ్డలకు ఎంతో సంతోషం కలుగుతుందని, దుర్గమ్మ అంటే ఆడపడుచు, అందుకే బతుకమ్మను ప్రతి ఒక్క ఇంటి ఆడపడుచు గా భావిస్తూరన్నారు. రకరకాల పువ్వులు కానుగపూలు, తంగేడు పూలు, బంతిపూలు ,చామంతి పూలు ,జిల్లేడు పూలు, గడ్డి పూలు, కలిపి బతుకమ్మను పేర్చి శిఖరం లేదా సిగ మీద గుమ్మడి పువ్వు నుండి పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. బతుకమ్మతో ఈ పూల పండుగ ఎంగిలిపూవుల పండుగ బతుకమ్మతో మొదలు పెట్టి సద్దుల బతుకమ్మతో ముగిసిపోతుందని తెలిపారు. తదుపరి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పెట్టి ,బతుకమ్మ పాటలు పాడి, కోలాటాలు ఆడి, నత్యాలు చేసి సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పండుగ విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. శిరీష, పిఈటి. కొమ్ము రాజేందర్, ఏ. యాకయ్య, ప్రవీణ్, కుమారస్వామి, కే. యాకయ్య నారాయణ, కిషన్ ,సమ్మిరెడ్డి, దేవేందర్, యాదగిరి, సురేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పూల పండుగకు వేళాయే: శ్రీ చైతన్య లో ముందస్తు వేడుకలు



నవతెలంగాణ-మహబూబాబాద్
ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగకు వేళయింది ఈనెల 14 పెద్ద అమావాస్య పిత అమావాస్య మొదలు ఎంగిలిపూల బతుకమ్మను ప్రారంభించామన్నారు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించి సద్దుల బతుకమ్మలో గౌరమ్మని పెట్టి సాధనంపి మర్నాడు విజయదశమి ఉత్సవాలు నిర్వహించడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు అతిపెద్ద పండుగ ఈ పండుగ సందర్భంగా విద్యాసంస్థలకు 13వ తేదీ నుంచి సెలవులు ప్రకటించారు ఈ క్రమంలో గురువారం నాడు మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలను చిన్నారి పిల్లలు ఘనంగా నిర్వహించారు ముందస్తుగా రంగురంగుల పూలు తీసుకొచ్చి రంగవల్లులతో అలంకరించి బతుకమ్మలు పేర్చి ఒక దగ్గర పెట్టి పాఠశాలలో పాటలు పాడు ఆటలాడి ఉత్సవాలు నిర్వహించారు పిల్లలు మహిళా ఉపాధ్యాయులు ఘనంగా వేడుకలు నిర్వహించి బతుకమ్మ ప్రాధాన్యతను పిల్లలకు వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి మధు, సరితా, రాధా, బిందు ఏవో సుధాకర్ పాల్గొన్నారు

ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-చిన్నగూడూరు
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైవేట్ పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తీరొక పూలతో బతుకమ్మగా పేర్చి బతుకమ్మ పాటలు, నత్యాలతో చూపరులను కనువిందు చేశారు. ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ యొక్క సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ రవికుమార్, రెహమాన్, నాగేశ్వరరావు, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, రేణుకాదేవి, రఘుపతి, కొలిపాక శ్రీనివాస్, సోనీ, లలిత మేడం, పుష్పలీల, శ్రీలత, హారతి సునీత నాగార్జున లు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం ఎదురుచూపులు

సగం మంది రైతులకే రుణ మాఫీ

కొందరిలో ఆశ... మరికొందరిలో నిరాశ...

సకాలంలో అందని రుణమాఫీ డబ్బులు

ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న బ్యాంకు అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకంలో సగం మంది రైతుల కు మాత్రమే రుణమాఫీ జరిగింది. 2018 డిసెంబర్ 1 నాటికి రుణాలు పొంది ఉన్న రైతులు 9993 మంది ఉండగా రాష్ట్ర ప్రభుత్వం 5788 మందికి మాత్రమే లక్ష వరకు ఉన్న రైతులకు చేసిన రుణమాఫీ చేసింది. మిగతా 4205 మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో ఆవేదనతో స తమతమవుతున్నారు. 2018 డిసెంబర్ 1 నాటికి మండలంలోని రైతులు పట్టాదారు పాసుపుస్తకాలపై కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంకులో 3200 మంది రైతులు రుణాలు పొంది ఉండగా 1600 మంది రైతులు మాత్రమే రుణమాఫీ పొందారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్లో 3233 మంది పంట రు ణం తీసుకోగా 1895 మంది రైతులు మాత్రమే రుణమాఫీ పథకంలో అ ర్హత పొందారు. పాలకుర్తి సొసైటీలో 2360 రైతులు పంట రుణం తీసుకో గా 1394 మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులను జమ చేశారు. తొర్రూరు సొసైటీలో మాత్రం 1200 పంట రుణాలు తీసుకోగా 899 మంది రైతులు రుణమాఫీ పొందారు. రుణమాఫీ పథకంతో కొందరి ఖా తాల్లో రుణమాఫీ డబ్బులు చేయగా మరికొందరి రైతులకు రుణమాఫీ పడ కపోవడంతో రుణమాఫీ పొందిన రైతుల్లో ఆశ పెరగడంతో మిగతా రైతు ల్లో నిరాశే మిగిలింది. రుణమాఫీ డబ్బులు ఖాతాల్లో జమ అయినప్పటికీ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు శాపంగా మారింది. కోసం రైతు లు ప్రతి రోజు వందల సంఖ్యలో బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా రు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడు అన్న చందంగా బ్యాంకు అధికారులు వ్యవహరిస్తున్నారని రైతులు వాపోవుచున్నారు. రుణమాఫీ డ బ్బులు ఖాతాల్లో జమాయి నెల రోజులు గడుస్తున్నప్పటికీ డబ్బులు చెల్లించ డంలో బ్యాంకు అధికారుల నిర్లక్ష్యానికి హద్దే లేకుండా పోతుంది. సగం మంది రైతులకు రుణమాఫీ పథకం వర్తించకపోవడంతో రుణమాఫీ ఎప్పు డు జరుగుతుందోనని రైతులు ఎదురుచూస్తున్నారు. లక్ష వరకు రుణం ఉ న్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ నేటికీ ఆచరణలో అమలు కాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. రుణమాఫీ డబ్బులు బ్యాంకుల్లో చెల్లించిన వడ్డీలకే సరిపోవడం లేదని రైతులు తెలిపారు. లక్ష రుణం ఉన్న కొద్ది మంది రైతులకు రుణ మాఫీ కావడం మరికొద్ది నుండి రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. రుణ మాఫీ పేరుతో రైతులను మోసం చేయడం తప్ప మేలు చేయడం లేదనే విమర్శలు రైతుల నుండి వినిపిస్తున్నాయి. రుణమాఫీ కోసం విడుదల చేసి న డబ్బులను రైతుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా పాలకులు అధికారు లు చర్యలు చేపట్టాలని రైతులు కోరుచున్నారు.

రుణమాఫీ అందించాలి : మారుజోడు సోమయ్య, రైతు



ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం నేటికీ అందలేదు. రుణమాఫీ కోసం రోజుల తరబ డి బ్యాంకుల చుట్టూ తిరుగుచున్నాము. కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయింది. రైతులందరికీ రుణమాఫీ ఒకేసారి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలి. రుణమాఫీ కాని రైతులు నిరా శతో ఎదురుచూస్తున్నారు. అధికారులు వెంటనే దృష్టి పెట్టి రుణమాఫీ కాని రైతుల జాబితా సేకరించి రుణమాఫీ డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలి. రుణమాఫీ కాకపోతే రైతుల ఆగ్ర హానికి ప్రభుత్వం గురికాక తప్పదు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అరుణమాఫీ చేయాలి

మాచర్ల సారయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



ప్రభుత్వం అందించిన రుణమాఫీ కొద్ది కొంద రికి కావడం, మరికొందరికి కాకపోవడంతో రైతు లు ఆందోళనకు గురవుతున్నారు. లక్ష రుణం రు ణం ఉన్న ప్రతి రైతుకు మాఫీ చేయడంలో ప్రభు త్వం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. రుణమాఫీ అందని రైతులకు రుణమాఫీ జరిగే విధంగా చెల్లులు చేపట్టాలి. ప్రభుత్వం, అధికారులు స్పందించకుంటే రుణమాఫీ రైతులను కూడగట్టి ఆందోళన కార్యక్రమాలను చేపడతాం.

అర్చకులు లక్ష్మీనారాయణ చార్యులకు సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగో పాలస్వామి ఆలయ అర్చకులు లక్ష్మీ నారాయణ చార్యులను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గు రువారం వేణుగోపాలస్వామి దేవాలయంలో లక్ష్మీ నారాయణ ఆచార్యులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల హైదరాబాద్‌లోని విశ్వశాంతి జ్యోతిష్య విజ్ఞాన కేంద్రం వారు లక్ష్మీనారాయ ణ చార్యులకు జ్యోతిష్య రత్న అవార్డును ప్రధానం చేశారు. లక్ష్మణాచార్యులు మానుకోటలో గతంలో దశాబ్దాలుగా జ్యోతిష్య శాస్త్రంలో ప్రావీణ్యత సాధించారు. ఈ క్రమంలో అవార్డు అందుకున్నందు కు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మార్నేని వెంకన్న చిట్యాల జనార్దన్ నా యకులు, కర్నూరపు గోపి, డౌలాగర్ శంకర్ ఉన్నారు.

ఘనంగా ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని కలవల గ్రా మంలో హై స్కూల్‌కి బదిలీ పై వచ్చిన ప్రధా న ఉపాధ్యాయులు బండారు నరేందర్‌ను స ర్పంచ్ గంట సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సెక్రెటరీ అరుణ్ జ్యోతి, గండి శ్రీనివాస్ యుగంధర్, కొంతం అశోక్, ఆకుల సుధాకర్, వెం కట్రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలం లోని అమ్మాపురం ప్రభుత్వ ప్రాథమిక ఉ న్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మా న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లక్ష్మీనరసింహరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందాన్ని టీచర్స్ క్లబ్ వారు సన్మా నించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ డాక్టర్ నాగవాణి, అధ్యక్షు లు వినోద్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి సురేష్ కుమార్, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్ రెడ్డి, క్లబ్ ప్రతినిధులు ఆర్ యాకయ్య, కోలుపుల వీరన్న, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వ ర్లు, అప్పల శెట్టి మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి : వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్

నవతెలంగాణ-నెల్లికుదురు



నవంబర్ నెలలో జరిగే శీతాకాల పా ర్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బి ల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని నెల్లి కుదురు మండలం వైస్ ఎంపీపీ జల్ల వెం కటేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బి రు యాకయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమా డ్ చేశారు. ఎబిసిడి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ చేస్తున్న అలంపూ ర్ నుండి హైదరాబాద్ వరకు విశ్వరూప మహా పాదయాత్రకు మద్దతుగా నెల్లికుదుర్ మండల కేం ద్రంలో ఎమ్మార్పీఎస్ శుక్రవారం సమావేశాన్ని మండల అధ్యక్షుడు తుళ్ళ వెంకన్న మాదిగ అధ్య క్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా త్వ రలో గ్రామ గ్రామన విశ్వరూప మహా బైక్ ర్యాలీలు నిర్వహించి నవంబర్ 7న జరిగే మాదిగల విశ్వరూప మహా సభను విజయవంతం చేయడానికి నెల్లికుదుర్ మండలంలో అన్ని గ్రామాల్లో అక్టో బర్ 26, 27, 28, 29 వరకు బైక్ ర్యాలీలు నిర్వహించి అక్టోబర్ 30వ తేదీన మాదిగల విశ్వరూప పోరు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ డైరెక్టర్ దండెంపల్లి సైదులు, జిల్లా నాయకులు విసంపల్లి సైదులు, మాజీ సర్పంచ్ కాదరి ఐలయ్య సీనియ ర్ నాయకుడు విసంపల్లి మల్లయ్య, ఎడ్ల అగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవడం అలవార్చుకోవాలి

నవతెలంగాణ-కురవి

విద్యార్థినీ, విద్యార్థులులు ప్రణాళికబద్ధంగా చదవడం అలవర్చుకోవాలని, అప్పుడే పదికిపది శా తం జీపీఏ సాధించడం సాధ్యమవుతుందని ప్రభుత్వ సంక్షేమ గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికల) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి.సి.ఎస్ శర్మ, హస్టల్‌వార్డెన్ పద్మ సూచించారు.గురువారం మండ ల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పా టు చేసి దిశానిర్దేశంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇష్టంతో చదువుకొనిఉన్నత శిఖరాల ను అధిరోహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ప్రతి నెల రెండవ శని వారంలో మాత్రమే విద్యార్థులను కలిసి పోవాలని సూచించారు. అనంతరం ఆశ్రమ పాఠశాల వి ద్యార్థినిల ప్రగతిని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు రవి, వెంకన్న, మంగీలాల్ రమేష్, ధర్మ, కరంచంద్, గోవర్ధన్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కేసు నమోదు : ఎస్సై రాజు

నవతెలంగాణ-పెద్దవంగర

ఆర్టీసీ బస్సు ఢీ కొని ఓ వ్యక్తి, రెండు గేదెలు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మం డల పరిధిలో చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటన కు సంబంధించి ఎస్సై రాజు తెలిపి న వివరాల ప్రకారం..మండలంలోని కిష్టు తండాకు జాటోత్ జేత్రం (53) తనకున్న కొద్దిపాటి పొ లం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎప్పటిలాగే వ్యవసాయ పనులు ముగించుకుని, సాయంత్రం గేదెలను ఇంటికి కొట్టుకుని వస్తుండగా తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గేదె లను ఢీ కొట్టింది. దీంతోరెండు గేదెలు మృతి చెందాయి. ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో తొ ర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి భార్య జాటోతు భద్రమ్మ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ కాటమల్ల సాయిలు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

మీడియా సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో మీడియా సెంటర్, ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ కె శశాంక ప్రారంభించారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయములోని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సెంటర్ ను, మొదటి అంతస్తులోని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం (1950)ను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారి సుధాకర్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డి.పి.ఆర్.ఓ.కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పాటల సంకలనం ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ ఆదర్శ పాఠశాల,తెలంగాణ పూల పండుగ బతుకమ్మ సందర్భంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల బచ్చన్నపేట ఇంటర్మీడియట్ విద్యార్థులు బతుకమ్మ పాటలను సేకరించడం జరిగింది.వాటిని ఒక సంకలనంగా కూర్చి ఈరోజు ప్రార్థనా సమావేశంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శ్రీమతి కె.కృష్ణవేణి ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ప్రపంచంలో ఎక్కడైనా పూలతో దేవుని పూజిస్తారు. కానీ పూలనే దేవతగా భావించి పూజ చేసే విశిష్టమైన సం స్కృతి తెలంగాణాలో ఉంది. ప్రకృతితో మమేకమై జరుపుకునే పూల పండుగ బతుకమ్మ. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలను సేకరిం చి అందమైన బతుకమ్మగా అలంకరించడం బతుకమ్మ పండుగ ప్రత్యేక త. స్త్రీలు తొమ్మిది రోజులు ఆటపాటలతో ఆనందం బతుకమ్మ ఆటను ఆడుకొని బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేస్తారు. గౌరమ్మ ప్రతి రూపమే బతుకమ్మ. తెలంగాణ స్త్రీల ఆచార సంప్రదాయాలతో, ఆనం దోత్సవాలతో, వెల్లివిరిసే బతుకమ్మ పండుగ పూల పండుగ. బతుకమ్మ పండుగ నాటికి ప్రకృతి అంతా పూలమయంగా ఉంటుంది. అడవుల్లో చేలల్లో తంగేడు పూలు,గుంగుపూలు, ముత్యాల పూలతో ప్రకృతి నాయ నానందకరంగా ఉంటుంది.స్త్రీల సౌందర్యారాధన,అలంకరణా నైపు ణ్యం,కళాత్మక దృష్టి పూల బతుకమ్మను పేర్చడంలో ప్రదర్శితమవుతుం ది. మహాలయ అమావాస్యనాడు ఎంగిలి పూల బతుకమ్మను పేర్చ డంతో బతుకమ్మ పండుగ ఆరంభమై మహర్నవమి వరకు జరుగుతుం ది.తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా జరుపుకుంటారు. సంగీతం, సాహిత్యం,నాట్యం మిళితమైన లాస్య నృత్యం బతుకమ్మ పండుగ. చం దమామ,వలలో,కోల్,ఉయ్యాలో మొదలగు పల్లవులతో బతుకమ్మ పా టలు చప్పట్లు కొడుతూ అడుగులు కదలికకు అనువైన పాటలు లయ బద్ధంగా పాడుతూ బతుకమ్మ ఆటను ఆడుతారు.స్త్రీల సౌభాగ్య ప్రదా యిని అయిన గౌరీ దేవియే బతుకమ్మ అని కొనియాడారు.

విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు, మహబూబాబాద్ జిల్లా 2022-2023 సంవత్సరం వార్షిక పరీక్షలలో ఎక్కువ మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవెలెప్మెంట్ మెరిట్ స్కాలర్షిప్ పొందారు. ఎల్. మనోజ్-ఎంపీసీ 971, ఎ.కోటేష్-బైపీసీ 951, ఎ. వరలక్ష్మి - ఎంపీసీ 950, యమ్. సాత్విక-బైపీసీ-947, వై. నిహారిక-ఎంపీసీ-940 విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ప్రిన్సిపాల్ కె.కోటేష్ చేతుల మీదుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 'ఐలయ్య' పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని కిష్టు తండాలో బుధవారం రాత్రి జరిగిన ఆర్టీ సీ బస్సు ప్రమాదంలో తండాకు చెందిన జాటోత్ జేతిరాం నాయక్ (52) మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు ఈదురు ఐలయ్య జేతిరాం అంతిమ యాత్రలో పాల్గొని నివాళు లర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మండల రైతు సెల్ కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, నాయ కులు బానోత్ శ్రీనివాస్, మండల రైతు సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ గోపాల్, జాటోత్ పుల్ సింగ్, జాటోత్ రవీందర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండలంలోని చిన్నవంగర గ్రా మానికి చెందిన పాకనాటి ఉపేందర్ రెడ్డి కారు దిగి, కాంగ్రెస్ పార్టీ తీ ర్థం పుచ్చుకున్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నా యకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పా ర్టీలో చేరారు. ఆయనతో పాటుగా, మండలంలోని పోచంపల్లి గ్రామాని కి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ గూటికి చేరారు. వీరికి ఝాన్సీరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ఎర్రబెల్లి మాయమాటలను నమ్మి ప్రజ లు మరోసారి మోసపోవద్దని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే నే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఎర్రబెల్లి కోసం పని చేశానని, ఇటీవల పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడంతో పార్టీ వీడుతున్నట్లు చెప్పారు. కాగా ఆయన భార్య పీఏసీఎస్ వైస్ చైర్మన్ కావడం గమనార్హం.